విలేకరులు కావలెను
తెలంగాణ వాణి
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
9703247143



TELANGANA VANI TELUGU DAILY

R N I No. APTEL/2012/53127

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను
తెలంగాణ వాణి
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
9703247143



సంపుటి: 16 | సంచిక : 66 | బుధవారం 24. 6. 2026 | ఎడిటర్‌: జేరిపోతుల సంపత్ | కరీంనగర్ | పేజీలు 8 | వెల: 5.00


## భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి తోడ్పాటు

- బీజేపీ కొత్త సారథిగా నితిన్ నబిన్ సిన్హా
- పార్టీ కార్యాయలంలో బాధ్యతల స్వీకరణ
- హాజరైన ప్రధాని మోడీ, నడ్డా, అమిత్ షా, రాజ్‌నాథ్, గడ్కరీ
- సామాన్య కార్యకర్తకు అత్యున్నత స్థానానికి ఎదగడం బీజేపీలోనే సాధ్యం
- వివిధ అంశాలపై నితిన్ భావోద్వేగం
- నా బాస్ నితిన్ నబిన్ అంటూ మోడీ చమత్కారం



4

## సింగరేణి అవినీతిలో వారిది సమాన వాటా



- దానిని కాంగ్రెస్, బీఆర్ఎస్ ఏటీఎంలా వాడుకున్నవి
- నైనీ బ్లాక్ వివాదం మీడియాలో వచ్చిన తరవాతే రద్దు
- ఈ వ్యవహారంపై సీబీఐ విచారణ చేయించాలి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు డిమాండ్

3



ఢిల్లీ: హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-1 స్వాధీనం, ఫేజ్-2 విస్తరణకు సంబంధించిన అంశాలపై కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి జరిపిన చర్చలు ఫలప్రదమయ్యాయి. మెట్రో ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ అంశాలపై సమగ్ర అధ్యయనం నిర్వహించేందుకు కన్సల్టెంట్‌ను నియమించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏకాభిప్రాయానికి వచ్చాయి. సోమవారం రాత్రి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డితో సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం మంగళవారం ఉదయం కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ నివాసంలో మరోసారి సమావేశమై మెట్రో ప్రాజెక్టుకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.

హైదరాబాద్ తెలంగాణ వాణి)

# మెట్రో ఫేజ్-2 విస్తరణకు మార్గం సుగమం

- మెట్రో రైలు ఫేజ్-1 స్వాధీనం, ఫేజ్-2 విస్తరణకు సంబంధించిన అంశాలపై సీఎం భేటి
- కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి ఖట్టర్‌తో సమావేశం
- కన్సల్టెంట్‌గా ఎస్‌బీఐ క్యాప్స్ సంస్థను ఎంపిక
- ఈ ఇద్దరు అధికారులు పరస్పర సమన్వయంతో ప్రక్రియను వేగవంతంగా పూర్తి
- ఫేజ్-2 విస్తరణతో పాటు ఇతర ఆర్థిక, సాంకేతిక అంశాలపై సమగ్ర అధ్యయనం



## రైతుల అమాయకత్వమే పెట్టుబడి

- కేజీ సీడ్ ధర రూ.22 వేలు
- ప్రచారానికి రూ.35 వేలా?
- వైరల్ వీడియోతో బయటపడిన 'పెయిడ్ ప్రమోషన్' దందా

**భద్రాద్రి బ్యూరో, జూన్ 23 (తెలంగాణ వాణి)**

ఒకవైపు నకిలీ విత్తనాల భయం, మరోవైపు కొత్త కొత్త సీడ్ కంపెనీల హడావుడి రైతులను అయోమయానికి గురిచేసు‍్నాయి. ఈ క్రమంలో సోషల్ మీడియా వేదికగా కొందరు యూట్యూబర్లు, వ్యవసాయ ఛానళ్ల నిర్వాహకులు భారీ మొత్తాలు తీసుకుని విత్తనాల ప్రచారం చేస్తున్నారనే ఆరోపణలు ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. గత రెండు రోజులుగా రైతుల వాట్సాప్ గ్రూపుల్లో వైరల్ అవుతున్న ఓ వీడియో ఈ అం శాన్ని మరోసారి తెరపైకి తీసుకొచ్చింది. ఒక సీడ్ డిస్ట్రిబ్యూటర్, యూట్యూబర్ మధ్య జరిగిన విభేదాల నేపథ్యంలో ఈ వీడియో బయటకు వచ్చినట్లు రైతులు చర్చించుకుంటున్నారు. సీడ్ బ్రాండ్‌ల ప్రచారానికి భారీ మొత్తాలు చెల్లిస్తున్నారనే అంశం వీడియో ద్వారా వెలుగులోకి రావడంతో వ్యవసాయ వర్గాల్లో చర్చ మొదలైంది.

### కేజీ సీడ్ ధర రూ.22 వేలు.. ప్రచారానికి రూ.35 వేలా?

అతను ప్రచారం చేసే మిర్చి విత్తనాల కేజీ ధర రూ.22 వేల వరకు ఉంటే, అదే విత్తనాలను సోషల్ మీడియాలో ప్రచారం చేయడానికి రూ.35 వేల వరకు ఖర్చు చేస్తున్నారనే ఆరోపణలు రైతులను ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. ఒక కేజీ సీడ్ కంటే ప్రచార ఖర్చే ఎక్కువగా ఉండటం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. రైతులు చివరకు ఈ విత్తనాలను రూ.90 వేల వరకు కొనుగోలు చేస్తున్నారని సమాచారం. విత్తనాల ధర, ప్రచార ఖర్చులు, మధ్యవర్తుల కమిషన్లు అన్నీ కలిపి చివరికి భారం రైతులపైనే పడుతోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

### ప్రచారంలో చెప్పేవన్నీ నిజమేనా?

సోషల్ మీడియాలో కొందరు వ్యవసాయ నిపుణులుగా, మిర్చి రైతులుగా, యూట్యూబ్ ఛానల్ నిర్వాహకులుగా పరిచయం చేసుకుంటూ కొన్ని విత్తన కంపెనీలకు అనుకూలంగా వీడి





యోలు రూపొందిస్తున్నారు. "అధిక దిగుబడి", "రోగ నిరోధకత", "అద్భుత కాపు", "లక్షల ఆదాయం" వంటి మాటలతో రైతులను ఆకర్షిస్తున్నారు. అయితే ఆ ప్రచారంలో చెప్పిన అంశాలు నిజంగా క్షేత్రస్థాయిలో ఫలితాలు ఇస్తున్నాయా? లేక కేవలం చెల్లింపుల కోసం చేస్తున్న ప్రచారమా? అనే అనుమానాలు రైతుల్లో వ్యక్తమవుతున్నాయి.

### ఆరుకాలం కష్టపడేది రైతు.. లాభం ప్రచారకర్తకే?

ఏడాది పొడవునా పొలంలో కష్టపడే రైతు కంటే, కొద్ది నిమిషాల వీడియో చేసి ప్రచారం చేసే నిర్వాహకులకే ఎక్కువ మొత్తాలు చెల్లిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. సీడ్ కంపెనీలు రైతుల అనుభవాల కంటే సోషల్ మీడియా ప్రచారానికే అధిక ప్రాధాన్యం ఇస్తున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. పంట విజయవంతమైతే ప్రచారం చేసేవారికి పేరు వస్తుండగా, విఫలమైతే నష్టాన్ని భరించేది రైతేనని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### కాపుతో సంబంధం లేకుండానే ప్రచారం?

మిర్చి పంటలో వాతావరణ పరిస్థితులు, నేల స్వభావం, సాగు పద్ధతులు, తెగుళ్లు వంటి అనేక అంశాలు ప్రభావం చూపుతాయి. అయినప్పటికీ కొందరు వ్యక్తులు ఒకే కంపెనీ విత్తనాలను అద్భుతంగా చూపిస్తూ రైతులను ఆకర్షిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. వాస్తవంగా కాపు ఎలా వచ్చింది? ఏ ప్రాంతంలో ఫలితాలు ఎలా ఉన్నాయి? వంటి విషయాలను పక్కనపెట్టి కేవలం కమిషన్ కోసం ప్రచారం చేస్తున్నారనే ఆరోపణలు ఇప్పుడు బలపడుతున్నాయి. వ్యవసాయశాఖ పర్యవేక్షణ అవసరం సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న విత్తనాల ప్రచారంపై వ్యవసాయశాఖ ప్రత్యేక దృష్టి సారించాలని రైతులు కోరుతున్నారు. చెల్లింపులు తీసుకుని చేసే ప్రమోషన్లను బహిర్గతం చేయడంతో పాటు, వాస్తవ దిగుబడులు, క్షేత్రస్థాయి ఫలితాల ఆధారంగా మాత్రమే రైతులకు సలహాలు ఇవ్వాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు. విత్తనాల కంటే ప్రచారానికే ఎక్కువ ఖర్చు చేస్తున్న పరిస్థితుల్లో చివరకు నష్టపోతున్నది రైతేననే ఆవేదన రైతు వర్గాల్లో వ్యక్తమవుతోంది.

## రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం నిరంతరం నావంతు కృషి

- కేంద్ర బోగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి
- సీఎం కేంద్రంతో జరుపుతున్న చర్చలు సఫలం

హైదరాబాద్ మెట్రో రైలు స్వాధీనం, విస్తరణపై కేంద్ర మంత్రులతో రేవంత్ రెడ్డి జరిపిన చర్చలు సఫలం అయ్యాయి. కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, మనోహర్ లాల్ కట్టర్ఖుతో సీఎం జరిగిన చర్చలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సమావేశం కోసం రేవంత్ రెడ్డి రెండుసార్లు లేఖలు రాశారని ఈ నేపథ్యంలో గత రెండ్రోజులుగా ఢిల్లీలో ఇద్దరు కేంద్రమంత్రులతో సమావేశాల కోసం చొరవ తీసుకున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా, రేవంత్ రెడ్డి, నేను కలిసి నిన్న అశ్వినీ వైష్ణవ్‌తో, ఇవాళ మనోహర్ లాల్ ఖట్టర్?తో సమావేశం అయ్యామని కేంద్రమంత్రులతో సీఎం సమావేశాలకు సమన్వయం చేశానని చెప్పారు





2

నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో మంగళవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. భైంసా బస్ డిపో సమీపంలో కారు- కంటైనర్ లారీ ఢీకొన్నాయి. ఈ దుర్ఘటనలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని సమాచారం.

## భైంసాలో ఘోర రోడ్డు ప్రమాదం

### కారును ఢీకొన్న కంటెయినర్

### ప్రమాదంలో నలుగురు దుర్మరణం

## రూ. 30 వేల కోట్ల మెట్రో భూములపై సీఎం రేవంత్ రెడ్డి కన్ను పడింది

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- రూ.14,000 కోట్ల ఎల్ అండ్ టి అప్పును రాష్ట్ర ప్రజలపై రేవంత్ రెడ్డి రుద్దుతున్నారు

హైదరాబాద్ తెలంగాణ వాణి)

హైదరాబాద్ మెట్రో రైలు పేరుతో రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి డ్రామాలు ఆడుతున్నారని, కిషన్ రెడ్డి ఇచ్చినట్టు, రేవంత్ రెడ్డి తీసుకొచ్చినట్లు వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రూ. 30 వేల కోట్ల మెట్రో రైలు ఆస్తులపైన రేవంత్ రెడ్డి కన్ను పడిందని మెట్రోఆస్తులను తన కుటుంబ సభ్యులకు, అన్నదమ్ములకు, అనుచరులకు అప్పజెప్పే భారీ కుట్రకు రేవంత్ రెడ్డి తెరలేపారని అందుకే మెట్రో రైలు ఎల్ అండ్ టి అధికారులను బ్లాక్ మెయిల్ చేసి వారిని రాష్ట్రం నుంచి తన్ని తరిమేశారన్నారని హాట్ కామెంట్స్ చేశారు. ఈ రోజు శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల సమావేశంలో ప్రసంగించిన కేటీఆర్.. రూ.14,000 కోట్ల ఎల్ అండ్ టి అప్పును రాష్ట్ర ప్రజలపై రేవంత్ రెడ్డి రుద్దుతున్నారని, హైదరాబాద్ మెట్రో పట్ల చిత్తశుద్ధి ఉంటే గత ప్రభుత్వం ప్రతిపాదించిన మెట్రో విస్తరణకు బీజేపీ ఎందుకు ఆమోదం తెలుపలేదని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి కలిసి ప్రజల దృష్టి ఆకర్షించే విఫల ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఎయిర్ పోర్ట్ మెట్రో రద్దు చేసిన రేవంత్ రెడ్డిని, మెట్రో విస్తరణకు అనుమతి ఇవ్వని గుర్తుంచుకుంటారన్నారు.



## అయోధ్య నగర్ కాలనీ ఎన్నికల్లో బాబీ ఘన విజయం




**కుత్బుల్లాపూర్, జూన్ 23 (తెలంగాణ వాణి)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని అయోధ్య నగర్‌లో జరిగిన కాలనీ ఎన్నికల్లో బాబి ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా గౌరిష్ . గిరిధర్ లను మర్యాదపూర్వకంగా కలిసిన బాబీ హృదయ పూర్వక అభినందనలు తెలియజేస్తూ, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మరింత సేవా దృక్పథంతో ముందుకు సాగుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఆర్ట్స్ కాలేజి ఎన్‌సీసీ క్యాడెట్ల ఘన విజయం




**హనుమకొండ, (కాకతీయ యూనివర్సిటీ) తెలంగాణ వాణి 23-06-2026**
వరంగల్‌లోని పీటీసీ మామునూర్‌లో 8(టి) గర్ల్స్ బెటాలియన్ ఆధ్వర్యంలో 13- నుండి 22 వరకు నిర్వహించిన సంయుక్త వార్షిక శిక్షణ శిబిరం (క్యాట్‌సీ--××) లో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్), సుబేదారి 8(టి) గర్ల్స్ యూనిట్‌కు చెందిన 37 మంది ఎన్‌సీసీ క్యాడెట్లు సీటీఓ డా. నాహెద్ పర్వీన్ నాయకత్వంలో పాల్గొన్నారు. శిబిరంలో నిర్వహించిన వివిధ పోటీలలో కళాశాల క్యాడెట్లు విశేష ప్రతిభ కనబరిచారు. వాలీబాల్, 400 మీటర్ల రిలే రేసు, వక్తృత్వం, నినాద రచన, గానం, నృత్య పోటీలలో ప్రథమ బహుమతులు సాధించారు. అలాగే క్విజ్ పోటీలో తృతీయ బహుమతిని కైవసం చేసుకొని కళాశాలకు గౌరవం తీసుకొచ్చారు. విజేతలకు శిబిర కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ డి.వి. సంతోష్ మెహర్, సీనియర్ జేసీఓ సుబేదార్ సంజయ్ కుమార్ రాణా షీల్డ్‌లు, పతకాలు ప్రదానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీ ఎస్.ఎం. రెహమాన్ విజేత క్యాడెట్లను, సీటీఓ డా. నాహెద్ పర్వీన్‌ను అభినందించారు. ఇదే కృషి, క్రమశిక్షణతో భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి కళాశాలకు మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలి

- విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలి
- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



**ములుగు జూన్23 (తెలంగాణ వాణి)**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని,విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అన్నారు. మంగళవారం వెంకటాపురం మండలంలోని జవహర్‌నగర్ మోడల్ స్కూల్‌ను జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవ రావు సందర్శించి పాఠశాల నిర్వహణ, విద్యా బోధన విధానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు పాఠశాలలోని కెమిస్ట్రీ,బయాలజీ,ఇంగ్లీష్ ల్యాబ్‌లను పరిశీలించిన విద్యార్థులు ప్రయోగాత్మక విద్యపై అవగాహన పెంపొందించుకునేలా ల్యాబ్‌లను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. లైబ్రరీని సందర్శించి,విద్యార్థుల్లో పఠనాసక్తి పెంపొందించేందుకు పుస్తక పఠనాన్ని ప్రోత్సహించాలని తెలిపారు.ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా ప్రణాళికాబద్ధంగా బోధన చేయాలని విద్యార్థుల అభ్యాస సామర్థ్యాన్ని పెంపొందించేలా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఖ

## పాఠశాలల బంద్ విజయవంతం నగర కార్యదర్శి వంశి



**ధర్మారం: జూన్ 23 (తెలంగాణ వాణి )**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పిలుపుమేరకు ధర్మారం మండలంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు సంపూర్ణంగా బంధు చేయడం జరిగిందని ఏబీవీపీ నగర కార్యదర్శి ఆకుల వంశీ తెలిపారు ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ ప్రైవేటు విద్యాసంస్థల ఫీజుల దోపిడీ నియంత్రణ విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై పరిష్కారం కోసం ఈ బందు నిర్వహించినట్టు ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించి అవి నిర్లక్ష్యమవుతున్న అన్నారు. విద్యాశాఖ మంత్రిగా ఉండి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోలేకపోతున్నారని తెలిపారు. ఉపాధ్యాయుల ఖాళీలు విద్యార్థులకు యూనిఫాంలో పాఠ్యపుస్తకాల పంపిణీలో తీవ్ర జాప్యం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 23 వేల పాఠశాలలు మూసివేస్తామని ప్రకటనలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకొని ప్రతి ప్రైవేటు పాఠశాలలో విద్యాహక్కు చట్టాన్ని అమలు చేసేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు ప్రైవేటు పాఠశాలల ఫీజుల నియంత్రణలో ప్రభుత్వం నిరంకుశ ధోరణి వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. గురుకుల పాఠశాలలకు పక్కా భవనాలు నిర్మించి నాణ్యమైన భోజనం అందించాలని జాతీయ విద్యా విధానం 2020 అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ధర్మారం నగర సంయుక్త కార్యదర్శి అవినాష్, మనోజ్, మధుకర్, సైరాజు పాల్గొన్నారు

# ఆధార్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలి

- పిల్లల ఆధార్ నమోదు, బయోమెట్రిక్ అప్‌డేట్లను వేగవంతం చేయాలి
- జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్




**ములుగు జూన్23 (తెలంగాణ వాణి)**
జిల్లాలో ఆధార్ నమోదు,ఆధార్ అప్‌డేషన్,బయోమెట్రిక్ అప్‌డేట్ ప్రక్రియలను వేగవంతం చేసి ప్రతి అర్హుడికి ఆధార్ సేవలు సకాలంలో అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్. మహేందర్ సూచించారు మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించి,ఆధార్ సేవల పురోగతి చిన్నారుల ఆధార్ నమోదు,విద్యార్థుల బయోమెట్రిక్ అప్‌డేట్ ఆధార్ వెరిఫికేషన్ పెండింగ్ అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 0 నుండి 5సంవత్సరాల పిల్లల ఆధార్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని, ఆసుపత్రుల్లో వ్యాక్సినేషన్ సమయంలోనే ఆధార్ నమోదు జరిగేలా అవగాహన కల్పించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మహిళా శిశు సంక్షేమ శాఖ, ఆరోగ్య శాఖ, పోస్టల్ శాఖల సమన్వయంతో ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని ఆదేశించారు.5నుండి 17 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు బయోమెట్రిక్ అప్‌డేట్ ఉచితంగా అందుబాటులో ఉన్నందున ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అప్‌డేట్ ప్రక్రియను పూర్తి చేయాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. 18 సంవత్సరాలు పైబడిన వారి ఆధార్ నమోదు వెరిఫికేషన్ పెండింగ్ కేసులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, జిల్లాలో ఉన్న ఆధార్ నమోదు కేంద్రాలు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విద్యా ప్రవేశ పరీక్షలు ఇతర సేవల సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా ప్రజలు తమ ఆధార్ నమోదు, అప్‌డేట్ ప్రక్రియలను ముందుగానే పూర్తి చేసుకునేలా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీఎమ్మెల్యే సతీష్ కుమార్...

**రెవిన్యూ అధికారిగా దేవసాని గణపతి రెడ్డి సేవలు మరువలేనివి..**



**చిగురుమామిడి జూన్ 23 (తెలంగాణ వాణి విలేఖరి ):**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం, నవాబుపేట గ్రామానికి చెందిన రిటైర్డ్ తహసిల్దార్ దేవసాని గణపతి రెడ్డి, సుందరగిరి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తిని సత్తి గౌడ్, సుందరగిరి మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు పత్తెం వీరస్వామి భార్య పద్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాలను హుస్నాబాద్ నియోజకవర్గ మాజీఎమ్మెల్యే వోడితెల సతీష్ కుమార్ వారి కుటుంబాలను పరామర్శించి వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.రిటైర్డ్ తహసిల్దార్ గణపతి రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి వారి కుమారులైన దేవసాని శ్రీనివాస్ రెడ్డి,ఫస్ట్ క్లాస్ సివిల్ కాంట్రాక్టర్ దేవసాని కిరణ్ కుమార్ రెడ్డిని వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.కమలాపూర్, భీమదేవరపల్లి, మానకొండూర్,తిమ్మాపూర్ లోని ఎల్ఎండిలో తాహాసిల్దార్ గా పనిచేసి 36సంవత్సరాల పాటు ప్రజలకు తనదైన శైలిలో సేవలందించి,మంచి గుర్తింపు తెచ్చుకున్నారని,గణపతి రెడ్డి మృతి బాధాకరమని చెప్పారు. సుందరగిరిలో బత్తిని సత్తయ్య గౌడ్ మృతి బాధాకరమని,తెలంగాణ ఉద్యమంలో,రైతుల కోసం ఉద్యమించారని గుర్తించారు.ఆధర్య పడవద్దని పార్టీ అండగా ఉంటుందని సత్తయ్య కుమారుడు బత్తిని రవీందర్ గౌడ్ కు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి,మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, సర్పంచ్ జంగ శిరీష రెడ్డి,ఉపసర్పంచ్ మెడబోయిన రాజు,బీసీ సెల్ మండల అధ్యక్షుడు హనుమడ్ల సత్యనారాయణ,గ్రామ శాఖల అధ్యక్షుడు కొమ్ము కొమురయ్య,ఎస్కే సిరాజ్ పాష, ఎండి సర్వర్ పాషా,కూతురు శరభందన్ రెడ్డి,తాళ్లపల్లి సంపత్ గౌడ్,మక్బుల్ పాషా,కాశవేని నరసయ్య,గందే సంపత్,దోనపాటి కృష్ణారెడ్డి,గందే ప్రశాంత్,పోతరవేణి రాజయ్య యాదవ్,దామ శ్రీనివాస్,పొతరేణి ఆగయ్య,సంధి శ్రీనివాస్ రెడ్డి,రవి,కక్కెర్ల లక్ష్మి,బద్దం మల్లారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూర్ అభివృద్ధికి భారీ నిధుల కేటాయింపు

- పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ
- విద్య, వైద్యం, తాగునీటి రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యం
- రాష్ట్ర మంత్రి గడ్డం వివేకానంద



**మంచిర్యాల, జూన్ 23 (తెలంగాణ వాణి):**
చెన్నూర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద తెలిపారు.మంగళవారం కోటపల్లి మండలంలోని లింగన్నపేట, ఏదుల బంధం, సిర్స, రొయ్యలపల్లి, ఆల్గాం, వెంచపల్లి గ్రామాల్లో సి.సి. రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తదితర అధికారులతో కలిసి మంత్రి భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి రూ.10 లక్షల చొప్పున సి.సి. రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి నిధులు కేటాయించి పనులు ప్రారంభించామని తెలిపారు. లింగన్నపేట గ్రామంలో విద్యుత్ పోల్స్, బోర్‌వెల్స్ పనులు ఇప్పటికే చేపట్టగా, ఏదుల బంధం, ఆల్గాం, వెంచపల్లి తదితర గ్రామాల్లో కూడా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని చెప్పారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. విద్యారంగంలో భాగంగా చెన్నూర్ నియోజకవర్గంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే రూ.200 కోట్లతో రోడ్లు, మురుగునీటి వ్యవస్థ, రూ.100 కోట్లతో అమృత్ 2.0 ద్వారా తాగునీటి సదుపాయాల విస్తరణ చేపడుతున్నామని వెల్లడించారు. వైద్య సేవల బలోపేతం కోసం చెన్నూర్‌లో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభానికి చర్యలు తీసుకుంటున్నామని, మందమర్రి ప్రాంతంలో ఆసుపత్రి పునఃప్రారంభానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.ఇసుక అక్రమ రవాణాపై కట్టుదిట్టమైన చర్యలు కొనసాగుతున్నాయని, సి.సి. కెమెరాలు, వే బ్రిడ్జిల ద్వారా పర్యవేక్షణ చేపడుతున్నామని మంత్రి తెలిపారు. విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జైపూర్ ఏసిపి.వెంకటేశ్వర్లు, మండల తహసిల్దార్ రాఘవేంద్ర, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వర్ రెడ్డి, డిసిసి.ప్రతినిధి రఘునాథ్ రెడ్డి,జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఈ నెల 28న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**




**నిర్మల్, జూన్ 23(తెలంగాణ వాణి ప్రతినిధి)**
ఈనెల 28వ తేదీన నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ టాస్క్ ఫోర్స్ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈనెల 28వ తేదీన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలన్నారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించేలా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, పోలియో చుక్కల ప్రాధాన్యతను వివరించాలని చెప్పారు. జూన్ 28వ తేదీ తర్వాత కూడా సిబ్బంది ఇంటింటికి వెళ్ళి, చుక్కలు వేయించుకోని పిల్లలను గుర్తించి వారికి పోలియో చుక్కలు వేయాలని ఆదేశించారు. అలాగే రానున్న నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, ఆసుపత్రులకు రోగుల తాకిడి పెరిగే అవకాశం ఉన్నందున వైద్యులు, సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు, మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సకాలంలో వేతనాలు అందించేలా చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**





**నిర్మల్, జూన్ 23(తెలంగాణ వాణి ప్రతినిధి)**
జిల్లాలో అన్ని శాఖలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులం దరికీ సకాలంలో జీతాలు అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు, వివిధ శాఖల్లో పని చేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల వివరాలు, తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన శాఖల వారీగా జిల్లాలో పని చేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, శాఖలు, ఏజెన్సీలు సమర్పించిన ఉద్యోగుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి నిధులు అందగానే ఏజెన్సీలు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఖాతాల్లోకి జీతాలు జమ చేయాలన్నారు. వేతనాలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పీఎఫ్ డబ్బులను సకాలంలో జమ చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి అనుమతి లభించిన పోస్టులను నియమ నిబంధనల ప్రకారం, పారదర్శకంగా భర్తీ చేయాలని చెప్పారు. ఉద్యోగుల వివరాల వెల్లడింపులో ఆలస్యం చేయకూడదన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రాథోడ్ రమేష్, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి విజయలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, ఔట్సోర్సింగ్ ఏజెన్సీల నిర్వాహకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అనంతారం గ్రామంలో ముమ్మర పారిశుద్ధ్య పనులు చేపట్టిన సర్పంచ్ కోర్సా రమేష్

**జూలూరుపాడు: జూన్ 23 ( తెలంగాణ వాణి)**
మండలం కేంద్రంలో అనంతారం గ్రామపంచాయతీలో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుద్ధ్య పనులను చేపట్టిన గ్రామ సర్పంచ్ కొర్సా రమేష్. వర్షాకాలంలో మురుగునీరు నిల్వ ఉండటం వల్ల మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉన్నందున గ్రామ ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా డ్రైనేజీలలో పేరుకుపోయిన పూడికను తొలగిస్తూ, నీరు నిల్వ ఉండకుండా పూడికతీత పనులు నిర్వహిస్తున్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సర్పంచ్ కొర్సా రమేష్ పేర్కొన్నారు. ప్రజలు కూడా పారిశుద్ధ్య కార్యక్రమాలకు సహకరించి, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా గ్రామ పరిశుభ్రతకు తోడ్పడాలని ఆయన కోరారు.
గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని చేపడుతున్న ఈ చర్యలు వర్షాకాలంలో వ్యాధుల నివారణకు ఎంతగానో ఉపయోగపడతాయని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు.



## ఘనంగా శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125వ వర్ధంతి



**ఎల్లారెడ్డి జూన్ 23 తెలంగాణ వాణి ప్రతినిధి**
జనసంఘ్ వ్యవస్థాపకులు స్వర్గీయ శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారి 125 వ వర్ధంతి సందర్భంగా ఎల్లారెడ్డి పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు అగల్ దివిటీ రాజేష్ అధ్యక్షతన మంగళవారం ఉదయం 11 గంటలకు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దేవేందర్, జనరల్ సెక్రటరీ శ్రీను, సీనియర్ నాయకులు సత్యం, మల్లయ్య, యువ నాయకులు పండరి.గజానాన్, జంగం శివ తదితరులు పాల్గొన్నారు

## టీచర్‌గా గడిపిన రోజులు గుర్తుచేసుకున్న ఆత్రం సుగుణక్క

**బడిబాటలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ**



**జైనూర్, జూన్ 23 (తెలంగాణ వాణి)**
జైనూర్ మండలంలోని రాశిమెట్ట ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు పుస్తకాలు పంపిణీ చేసి విద్య ప్రాముఖ్యతను వివరించారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ, తాను ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా పనిచేసిన రోజుల జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామాలకు వెళ్లి విద్యార్థులను పాఠశాలకు తీసుకురావడం, తల్లిదండ్రులకు విద్య అవసరాన్ని వివరించడం వంటి అనుభవాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు పెట్టుకుని చదువులో రాణించాలని ఆకాంక్షించారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో విద్యారంగానికి కొత్త ఊపు వచ్చింది. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని సుగుణక్క అన్నారు.ఉపాధ్యాయ వృత్తికి రాజీనామా చేసి ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి వచ్చిన తాను, గత పార్లమెంట్ ఎన్నికల్లో ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ, విద్యాభివృద్ధి మరియు గిరిజన ప్రాంతాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.కార్యక్రమంలో ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ అబ్దుల్లా భాయ్, డీసీసీ ఉపాధ్యక్షుడు తారీక్, డీసీసీ జనరల్ సెక్రటరీ గాదవేణి మల్లేష్, మైనార్టీ నాయకుడు సఫన్,రాసి మెట్ట సర్పంచ్ ఉయిక చందు, భూసి మెట్ట సర్పంచ్ దుర్వ సింధు నాగేష్, చింత కర్ర సర్పంచ్ విఠల్, జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్న మల్లేష్, ముఖిద్, తారీఫ్, ప్రకాష్, సార్ మేడి కుంరం దుందే రావ్, నాయకులు జామిల్, సుదర్శన్,అజ్జు లలా, జంగు,రహీమ్ కోటేశ్వర్,గ్రామ పటేల్ ఉయిక ఆనంద్ రావ్,హెడ్ మాస్టర్ పవర్ అనిత, ఉపాధ్యాయులు గణపత్, సుందర్, పార్వతి మొదలై వారు ఉన్నారు

## బాసర ఆలయంలో భారీ చోరీ

**సీసీ కెమెరాలకు వస్త్రాలు కప్పి వెండి కిరీటం, హుండీ అపహరణ**



**నిర్మల్ - బాసర: జూన్ 23(తెలంగాణ వాణి ప్రతినిధి)**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానంలో భారీ చోరీ చోటుచేసుకుంది.ఆలయంలోని మహాకాళి అమ్మవారి గర్భగుడి తాళాలు పగులగొట్టిన దుండగులు అమ్మవారికి అలంకరించిన వెండి కిరీటంతో పాటు హుండీని అపహరించారు. చోరీకి ముందు ఆలయ పరిసరాల్లోని సీసీ కెమెరాలకు వస్త్రాలు కప్పి తమ ఆనవాళ్లు కనిపించకుండా జాగ్రత్త పడ్డారు. అర్థరాత్రి సమయంలో వ్యాస మహర్షి ఆలయం వెనుక వైపు నుంచి ఇద్దరు వ్యక్తులు ఆలయంలోకి ప్రవేశించినట్లు సీసీటీవీ దృశ్యాల్లో గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. ఉదయం సుప్రభాత సేవల కోసం వచ్చిన ప్రధాన అర్చకుడు శ్రీనివాస్ గర్భగుడి తాళాలు పగులగొట్టబడినట్లు గుర్తించి ఆలయ అధికారులకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు పరిశీలించగా వెండి కిరీటం, హుండీ కనిపించకుండా పోయినట్లు నిర్ధారించారు. ఆరుగురు హోంగార్డులు విధుల్లో ఉన్నప్పటికీ దుండగులు ఆలయంలోకి ఎలా ప్రవేశించారన్న అంశంపై దర్యాప్తు కొనసాగుతోంది. చోరీ అనంతరం నిందితులు వేదవ్యాస గుహ మార్గం ద్వారా పరారైనట్లు అనుమానిస్తున్నారు. అపహరించిన హుండీని వేదవ్యాస గుట్టపై పడేసి వెళ్లినట్లు సమాచారం. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: డాక్టర్ పి. నర్సింగ్



**ఎల్లారెడ్డి, జూన్ 23 (తెలంగాణ వాణి):**
జూన్ 28న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ పి. నర్సింగ్ పిలుపునిచ్చారు. ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలోని 0-5 సంవత్సరాల లోపు 17,771 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.జూన్ 28న పోలియో బూత్‌లు నిర్వహించగా, జూన్ 29, 30 తేదీల్లో ఇంటింటి సర్వే చేపట్టి మిస్ అయిన చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన కోరారు

# రామగుండంలోనే నూతన జెన్‌కో పవర్ ప్లాంట్ నిర్మించాలి



**పెద్దపల్లి, జూన్ 23 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**
పెద్దపల్లి జిల్లా రామగుండంలో నూతన థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణ ప్రక్రియలో భాగంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సూచన మేరకు టీజీ జెన్‌కో సీఎండీ హరీష్, ఎనర్జీ శాఖ కార్యదర్శి నవీన్ మిట్టల్ తదితర ఉన్నతాధికారులు రామగుండం బీ పవర్ హౌస్ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై రామగుండంలోనే జెన్‌కో ఆధ్వర్యంలో నూతన పవర్ ప్లాంట్ నిర్మించాలని అధికారులను కోరారు. రామగుండం ప్రాంతంలో విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన బొగ్గు, నీటి వనరులు అత్యంత సమీపంలోనే అందుబాటులో ఉన్నాయని గత ఆరు దశాబ్దాలుగా ఈ ప్రాంత ప్రజలు విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో పనిచేసిన అనుభవం కలిగి ఉండటంతో కొత్త ప్లాంట్‌లో పనిచేయడానికి సిద్ధంగా ఉన్న నైపుణ్యం గల మానవ వనరులు కూడా ఇక్కడ సమృద్ధిగా ఉన్నాయని పేర్కొన్నారు. రామగుండం ప్రజల జీవన విధానంలో పవర్ ప్లాంట్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని, వేలాది కుటుంబాల ఉపాధి, ఆర్థిక అభివృద్ధి విద్యుత్ పరిశ్రమతో ముడిపడి ఉందని వివరించారు. అందువల్ల కొత్త పవర్ ప్లాంట్‌ను తప్పనిసరిగా రామగుండంలోనే జెన్‌కో ద్వారా నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క గతంలో రామగుండం పర్యటన సందర్భంగా జెన్‌కో ఆధ్వర్యంలో పవర్ ప్లాంట్ నిర్మిస్తామని పలుమార్లు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సైతం రామగుండంలో జెన్‌కో ద్వారా నూతన పవర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారని తెలిపారు. పవర్ ప్లాంట్ నిర్మాణానికి అవసరమైన భూముల కేటాయింపుతో పాటు ప్రభుత్వానికి అవసరమైన అన్ని విధాల సహకారం అందించేందుకు స్థానిక ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. రామగుండం ప్రాంత అభివృద్ధి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాల కల్పన దృష్ట్యా జెన్‌కో ఆధ్వర్యంలోనే నూతన పవర్ ప్లాంట్ నిర్మాణ పనులు తక్షణమే ప్రారంభించాలని టీజీ జెన్‌కో అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు దూరంగా విద్యార్థులు ఉండాలి:ఎస్ఐ లింగారెడ్డి




**రాజపేట జూన్: 23(తెలంగాణ వాణి విలేకరి)**
మాదకద్రవ్యాల నివారణ,అక్రమ రవాణా నిరోధక అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా రాజపేట మండలం కుర్రారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. కోటిరెడ్డి అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజపేట ఎస్ఐ లింగారెడ్డి హాజరై సందర్భంగా మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల వ్యక్తులు,కుటుంబాలు ఎదుర్కొనే నష్టాలను వివరించారు.యువత మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండి లక్ష్యాల సాధనపై దృష్టి సాధించాలని సూచించారు. మాదకద్రవ్యాల నివారణలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని అన్నారు. గ్రామస్తులు అప్రమత్తంగా ఉండి యువతను ఈ వ్యసనాల బారిన పడకుండా కాపాడాలని కోరారు.విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంఈఓ చందా రమేష్,గ్రామ సర్పంచ్ బొడ్డు భాస్కర్,ఉప సర్పంచ్ కొండలు రెడ్డి,వార్డు సభ్యులు, ప్రైమరీ హెచ్ఎం నరసింహులు, ఉపాధ్యాయులు,గ్రామ ప్రజలు, యువకులు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : ఏసిపి గజ్జి కృష్ణ



**ధర్మారం: జూన్ 23 (తెలంగాణ వాణి)**
యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఉజ్వల భవిష్యత్తును నిర్ణయించుకోవాలని డ్రగ్స్ సేవించడం లేదా సరఫరా చేయడం చట్టరీత్యా నేరమని పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ విద్యార్థులకు సూచించారు. మంగళవారం మేడారం గురుకుల బాలుర పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతూ.. రాబోయే అంతర్జాతీయ మత్తు పదార్థాలను వాడకూడదు వాటి వల్ల కలిగే దుష్ప్రయోజనాల గురించి డ్రగ్స్ రహిత తెలంగాణ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. మత్తుకు బానిసైతే కుటుంబాలు రోడ్డున పడతాయని క్షణికానందం కోసం జీవితాలను నాశనం చేసుకోవద్దని ఆయన పిలుపు నిచ్చారు, డాగ్స్ గురించి సమాచారం ఇవ్వదలచుకుంటే డయల్ 1908 కి లేదాఈగల్ ఫోర్స్ వాట్సాప్ నెంబర్ 87126711 సమాచారం ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో సీఐ కె ప్రవీణ్ కుమార్, ఎస్సై ఎం ప్రవీణ్ కుమార్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# వితంతు మహిళల సాధికారతకు బాలవికాస కృషి



**సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు కేడం లింగమూర్తి**
**హుస్నాబాద్ జూన్ 23తెలంగాణ వాణి రూరల్**
సమాజంలో వితంతు మహిళలపై జరుగుతున్న వివక్షతను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని బాలవికాస సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు కేడం లింగమూర్తి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ వితంతువుల దినోత్సవాన్ని పురస్కరించుకుని హుస్నాబాద్ మండలం నాగారం గ్రామంలో బాలవికాస ఆధ్వర్యంలో 'వితంతు వివక్షత విముక్తి ఉద్యమ సమాఖ్య' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.45 సంవత్సరాల లోపు వయసు ఉండి, భర్తను కోల్పోయిన వితంతు మహిళలకు బాలవికాస సంస్థ ద్వారా ఆర్థిక, సామాజిక, విద్యా పరమైన సహాయ సహకారాలు అందిస్తున్నట్లు లింగమూర్తి తెలిపారు. ఐక్యరాజ్యసమితి సూచించిన లింగ సమానత్వ లక్ష్యాల సాధనలో భాగంగా వితంతు మహిళల సాధికారత కోసం పలు కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. వితంతు మహిళల పిల్లల చదువులకు అవసరమైన సహాయం అందిస్తున్నామని, సమాజంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కల్పిస్తూ అండగా నిలుస్తున్నామని పేర్కొన్నారు. వారికి సమాజంలో గౌరవప్రదమైన స్థానం కల్పించడమే బాలవికాస ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.1977లో స్థాపించబడిన బాలవికాస సంస్థ నిరంతరం సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రజలకు సేవలందిస్తోందని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. సంస్థ ద్వారా మహిళా పొదుపు సంఘాలను ప్రోత్సహిస్తున్నామని, నాగారం గ్రామంలో త్వరలోనే శుద్ధజల (వాటర్) ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.అనంతరం మహిళలకు నిర్వహించిన వివిధ ఆటల పోటీల్లో విజేతలకు నాగారం గ్రామ సర్పంచ్ ఇజ్జగిరి సంపత్ సహకారంతో ఆయన సతీమణి బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా బాలవికాస రాష్ట్ర అధ్యక్షుడు కేడం లింగమూర్తిని గ్రామ మహిళలు, మహిళా సంఘాల సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్లు జ్యోతి, నిర్మల, శ్రీమతితో పాటు మండల మహిళా సభ్యులు, వితంతు మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అనుబంధ కార్యవర్గ కమిటీ ఎన్నిక



**నాగిరెడ్డిపేట మండలం జూన్ 23:( తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డిపేట మండలంలోని మంగళవారం రోజున పోచారం మాతో మీద లింగంపల్లి కలం బంజర తండాల్లో కాంగ్రెస్ అనుబంధ విభాగాలు నుండి నూతన కమిటీలను ఎంపిక చేసుకున్నారు . మండల ఎస్సీ సెల్ అధ్యక్షులుగా జి ప్రభాకర్, బీసీ సెల్ అధ్యక్షులుగా సాయ గౌడ్ , మైనార్టీ సెల్ అధ్యక్షులుగా ఎండి కుతుబుద్దీన్ ఎన్నికయ్యారు . ఈ సందర్భంగా పలు గ్రామాల నూతన కార్యవర్గ కమిటీలను ఏర్పాటు చేశారు . ఇట్టి కార్యక్రమంలో భాగంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి , సీనియర్ నాయకులు వాసు రెడ్డి , క్రమశిక్షణ కమిటీ సభ్యులు సంజీవులు , పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## టిజిపిఎల్ వేలంలోమెదక్ ఫాల్కన్స్ జట్టుకు ఎంపికైన క్రికెటర్ కుంట రాహుల్



**ఎల్లారెడ్డి పేట, జూన్ 23 (తెలంగాణ వాణి విలేకరి)**
టిజిపిఎల్ వేలంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి గ్రామానికి చెందిన క్రికెటర్ కుంట రాహుల్ మెదక్ ఫాల్కన్స్ జట్టు కు ఎంపిక య్యారు,హెచ్ సి ఏ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న తెలంగా ణ ప్రీమియర్ లీగ్ (టి జిపిఎల్)వేలంలో రాష్ట్ర వ్యా ప్తంగా 6,000 మంది క్రికెటర్లు పాల్గొనగా,వారిలో 160 మందిని 8 జట్లకు ఎంపిక చేశారు,అందులో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి గ్రామానికి చెందిన న్యాయవా ది కుంట శ్రీనివాస్ పద్మ దంపతుల కుమారుడు కుంట రాహుల్ ఎంపికయ్యాడు, ఆయనను టి జి పి ఎల్ వేలంలో రూ.75,000కు మెదక్ ఫాల్కన్స్ జట్టు ఎంపిక చేసుకుంది,హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఐపీఎల్ తరహాలోనే తెలంగాణలో టీజీపీఎల్ నిర్వహించేందుకు చర్యలు చేపట్టింది.ఈ క్రమంలోనే హైదరాబాద్, వరంగల్ సహా మొత్తం 8 టీమ్‌లను ఏర్పాటు చేసింది. హైదరాబాద్,వరంగల్,రంగా రెడ్డి,మెదక్,కరీంనగర్, నల్గొండ,ఖమ్మం,మహబూబ్ నగర్ టీమ్‌లు ఈ టీజీ20 లీగ్ పోటీ పడనున్నాయి.జూన్ 20వ తేదీన తొలి మ్యాచ్ జరిగింది.జూలై 11వ తేదీన ఫైనల్ నిర్వహించనున్నారు. ఈ క్రమంలోనే టీజీ20 టీమ్‌ల బిడ్‌లను కూడా హెచ్‌సీఏ తెరిచింది.ఇక ఈ లీగ్‌లో ఆడే క్రికెటర్లకు సంబంధించిన వేలాన్ని జూన్ 7వ తేదీ నిర్వహించింది.ఈ సందర్భం గా జిల్లాలోని క్రీడాభిమాను లు,యువ క్రికెటర్లు ఆనందం వ్యక్తం చేస్తూ కుంట రాహుల్ కు అభినందనలు తెలియ జేస్తున్నారు. రాహుల్ ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు.

## విత్తన మేళాను సద్వినియోగం చేసుకోవాలన్న ఏవో



**నాగిరెడ్డిపేట, జూన్ 23 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
నాగిరెడ్డిపేట మండలంలోని రైతు వేదికలో మంగళవారం నిర్వహించినటువంటి విత్తన మేధా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆత్మ కమిటీ చైర్మన్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ..... రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినటువంటి వారి వంగడాలు బిపిటి 5204 , ఆర్ ఎన్ ఆర్ 15, 048 , పాంచండి బోనా , కే ఎన్ ఎం 1638 , కేఎన్ఎం 7715 , డబ్ల్యూ జి ఎల్ 44 , హెచ్ఎంటి సోన వంటి ఏడు రకాల వరి వంగడాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఈ సంవత్సరం వరి రకాలు విత్తనాలను అందిస్తే బోనస్ ఇవ్వడం సిద్ధంగా ఉందని ఏవో తెలిపారు . ఎల్లినో సృష్టి స్వల్పకాలిక పంట త్వరగా చేతికి వస్తుంది. అలాగే పంట మార్పిడిలో భాగంగా చిరుధాన్యాలు పప్పు ధాన్యాలు కూరగాయలు వంటి సాగు చేయాలని తెలిపారు . అలాగే వీడియో వాడకాన్ని తగ్గిస్తూ భూమి సారాన్ని పెంచే విధంగా పచ్చి రొట్టె మొక్కలను పెంచి దిగుబడి ఎక్కువ పొందేల కృషి చేయాలన్నారు . సానా యూరియా వాడకంపై అవగాహన కల్పించారు . ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , ఏఈఓ , రైతులు తదితరులు పాల్గొన్నారు .

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి




**రాంసాగర్ గ్రామ సర్పంచ్ అక్కేనపల్లి రాజ్యలక్ష్మి మల్లారెడ్డి**
**కొమురవెల్లి జూన్ 23 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం, రాంసాగర్ గ్రామంలో మంగళవారం రోజున గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద చేర్యాల ఎక్సైజ్ పోలీస్ వారి ఆధ్వర్యంలో డ్రగ్స్ మరియు మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అక్కేనపల్లి రాజ్యాలక్ష్మి - మల్లారెడ్డి మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా వాటికి దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరచుకోవాలని సూచించారు.
కార్యక్రమంలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మర్ఫీ, ఎక్సైజ్ సీఐ నరసింహులు, ఎస్సైలు సువర్ణ, సురేష్, ఎక్సైజ్ సిబ్బంది భాస్కర్, సంపత్, సుమలత, రాము తదితరులు పాల్గొని డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలు, చట్టపరమైన చర్యలు మరియు మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగతంగా, కుటుంబ పరంగా మరియు సమాజానికి తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందని, యువత తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని యువత తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ శ్రీ వీణ, రాం సాగర్ గ్రామ ఉప సర్పంచ్ మల్లారెడ్డి, వార్డు సభ్యులు చింతల కరుణాకర్, గంగుల ఐలయ్య, అక్కేనపల్లి లావణ్య, గుజ్జ చంద్రకళ, నాయకులు అక్కేనపల్లి ప్రవీణ్ రెడ్డి, చింతల రమేష్, దాసరి శ్రీను,అక్కేనపల్లి అశ్విందర్ రెడ్డి, దాసరి శేఖర్ యువకులు, గ్రామ ప్రజలు గ్రామ పంచాయతీ సిబ్బంది తాడూరి రాజలింగం, తాడూరి పద్మ,నీరటి యాదమ్మ, గుజ్జ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన జమ్మికుంట స్పోర్ట్స్ క్లబ్



**జమ్మికుంట, జూన్ 23, (తెలంగాణ వాణి ప్రతినిధి ) :**
అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవం సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జమ్మికుంట స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జమ్మికుంట స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ఓజ్జ రాజు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల్లో అపారమైన క్రీడా ప్రతిభ దాగి ఉందని, నేడు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న అనేక మంది క్రీడాకారులు గ్రామీణ ప్రాంతాల నుంచే ఎదిగారని అన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని పేర్కొన్నారు.ప్రస్తుత యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి క్రీడలను జీవిత లక్ష్యంగా ఎంచుకోవాలని సూచించారు. క్రీడారంగంలో కృషి చేస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. జమ్మికుంట స్పోర్ట్స్ క్లబ్ తరపున క్రీడాకారులకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి గండికోట సమ్మయ్య, వైస్ ప్రెసిడెంట్ అంబాల ప్రభాకర్, జాయింట్ సెక్రటరీ బుర్ర కుమార్, గౌరవఅధ్యక్షులు మరియు సీనియర్ క్రికెట్ క్రీడాకారుడు రాజేందర్, మాజీ ఎంపీటీసీ రహీం, సమ్మయ్య,కొండపర్తి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్, నాయబ్ తహశీల్దార్లకు రేషన్ డీలర్ల సత్కారం



**చిగురుమామిడి జూన్ 23 ( తెలంగాణ వాణి విలేఖరి )**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి,చిగురుమామిడి మండల నూతన తహశీల్దార్గా బాధ్యతలు స్వీకరించిన కొండంకనకయ్య, నాయబ్ తహశీల్దార్ (డీటీ)పెద్దాపురం కళావతిలను మంగళవారం మండల రేషన్ డీలర్ల సంఘం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం డీలర్లు మాట్లాడుతూ... మండలంలోని రేషన్ కార్డుదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, పంపిణీ ప్రక్రియను సజావుగా సాగించేందుకు తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని అధికారులకు విన్నవించారు.లబ్ధిదారులకు సరుకులు సకాలంలో అందేలా చూడాలని, రేషన్ పంపిణీలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఈ సందర్భంగా అధికారులు డీలర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి భాస్కర్ ఉపాధ్యక్షులు బోయిన చంద్రయ్య కార్యదర్శి తాళ్లపల్లి సుజాత కోశాధికారి మట్టెల కొమురయ్య ,మొర మనమ్మ,గట్టు మధు , యినుకొండ బాపిరెడ్డి ,మకుటం లక్ష్మి ,గాజుల కమల, నల్లాల మధుసూదన్ రెడ్డి, ఒంటెల మల్లారెడ్డి, దుస్స రాజమణి ,జన వేణి, సంధ్య అశోక్ ,సదానంద చారి, రవళి, విద్య, రేషన్ డీలర్లు ,తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ పిలుపుతో దేవరకొండలో విజయవంతమైన పాఠశాలల బంద్

### డిఆర్ఎస్ ప్రైవేట్ పాఠశాల ఫర్నిచర్ ధ్వంసం చేసిన ఏబీవీపీ






**దేవరకొండ, జూన్ 23 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ ) రాష్ట్రవ్యాప్త పాఠశాలల బంద్ పిలుపు మేరకు ఏబీవీపీ దేవరకొండ శాఖ పరిధిలో ప్రైవేట్ మరియు ప్రభుత్వ పాఠశాలలు విజయవంతంగా బంద్ నిర్వహించబడ్డాయి. ఇందులో భాగంగా దేవరకొండ పరిధిలోని డిఆర్ఎస్ అనే ఒక్క ప్రైవేట్ యాజమాన్యం సమాచారా లోపంతో పాఠశాల నడపగా అక్కడికి ఏబీవీపీ కార్యకర్తలు వెళ్లి పాఠశాల ఫర్నిచర్ ధ్వంసం చేయడం జరిగింది. అదేవిధంగా విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ బంద్కు పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర హాస్టల్స్ కో కన్వీనర్ వెలమల గోపీచంద్ మాట్లాడుతూ విద్యార్థుల హక్కులు మరియు నాణ్యమైన విద్య కోసం ఏబీవీపీ నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**డిమాండ్స్**
27,000 ల ప్రభుత్వ స్కూళ్లలో 23,000 ల స్కూళ్లను మూసివేస్తామన్న ముఖ్యమంత్రి ప్రకటనను వెంటనే ఉపసంహరించుకోవాలి. ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ళలో విచ్చలవిడి ఫీజుల దోపిడిని అరికట్టి, ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి. ఖాళీగా ఉన్న ఎం ఈ ఓ , డిఇఓ పోస్టులతో పాటు టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించాలి. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించే యూనిఫామ్స్ వెంటనే అందించాలి. గురుకుల పాఠశాలలకు పక్కా భవనాలు నిర్మించాలి. ఫుడ్ పాయిజన్ కి తావులేకుండా విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి. ప్రైవేట్ స్కూల్ మేనేజ్ మెంట్ల ఆధ్వర్యంలో నడుస్తున్న బుక్స్, యూనిఫామ్స్ విక్రయాలను నిషేధించాలి. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ స్కూళ్ళలో "బ్రేక్ ఫాస్ట్" స్కీమ్ తక్షణమే అమలు చేయాలి. విద్యార్థుల సమస్యలు పూర్తిగా పరిష్కరించే వరకు ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర జాయింట్ సెక్రెటరీ గుండాల శివరామరాజు, యలమల హేమ సుందర్, లింగాల రాకేష్, ఇస్లావత్ రామ్ చరణ్, సాయి, బిట్టు, హరి, అరవింద్, శివ, రోహిత్, రాము తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరేట్‌కు నాలుగు ఆర్టీఐ నోటీసులు

- తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ ఎదుట హాజరు కావాలని ఆదేశాలు
- డీపీవో కార్యాలయానికి బదిలీ చేసి చేతులు దులుపుకున్న కలెక్టరేట్
- డీపీవో నుండి ఎంపీవో కు ఆదేశాలు జారీ...?

**జగిత్యాల, జూన్ 23 (తెలంగాణ వాణి ప్రతినిది)**
జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కు తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ నుండి నాలుగు నోటీసులు జారీ అయ్యాయని ఆర్టీఐ కార్యకర్త, సామాజిక వేత్త, ప్రముఖ ఉద్యమకారుడు చుక్క గంగారెడ్డి తెలిపారు. ఆర్టీఐ కార్యకర్త, సామాజిక వేత్త, ప్రముఖ ఉద్యమకారుడు చుక్క గంగారెడ్డి మంగళ వారం విలేఖరులతో మాట్లా డారు. ఆయన కథనం ప్రకారం ఈ నెల 24 బుధవారం (నేడు) ఉదయం 11-00 గంటలకు ) హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ ఎదుట విచారణకు హాజరు




కావాలని ఆ నోటీసు లలో జిల్లా కలెక్టరేట్ అధికారు లను ఆదేశించారు.కాగా ఆ నోటీసులను జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయానికి బదిలీ చేసి కలెక్టరేట్ లోని సమాచార అధికారులు చేతులు దులుపు కొన్నారు. జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం నుండి కూడా బుగ్గారం మండల పరిషత్ కార్యాలయానికి ఈ నోటీసు లను బదిలీ చేసినట్లు తెలు స్తోంది.కానీ ఈ నాలుగు కేసులకు సంబంధించిన సమాచారం మాత్రం జిల్లా కలెక్టరేట్,లేదా డిపివో కార్యాలయ అధికారులే ఇవ్వాల్సి ఉందని పిర్యాదు దారుడు చుక్క గంగారెడ్డి తెలిపారు.గత మే నెల 7న కూడా ఇదే నాలుగు కేసులపై విచారణ ఉండగా ఆరోజు అధికారులు ఎవరు కూడా హాజరు కాకపోవడం గమ నార్హం.ఈ విషయంలో అధి కారులకు మెమోలు కూడా జారీ చేసినట్లు తెలిసింది. ఏకంగా జిల్లా కలెక్టరేట్ అధికారులే సమాచార హక్కు చట్టం -2005 ను అమలు చేయకపోతే...ఇక జిల్లా, మండల,గ్రామ స్థాయిలో చట్టాలు ఎలా అమలు అవుతున్నాయో...? మన అధికారులు ఎంత బాధ్యతా రహితంగా పని చేస్తున్నారో చెప్పకనే చెబుతోందని ఆర్టీఐ కార్యకర్త చుక్క గంగారెడ్డి ఆరోపించారు.

## తెలంగాణ లంబాడీలకు 26 ఏళ్ల ద్రోహం చేసిన కాంగ్రెస్ పార్టీ యాత్రను అడ్డుకోండి

### భూక్యా తిరుపతి నాయక్ బంజారా జేపీసీ కన్వీనర్

**కరీంనగర్, జూన్ 23 (తెలంగాణ వాణి)**
తెలంగాణ గడ్డపై యాత్రలు చేస్తూ వస్తున్న కాంగ్రెస్ నాయకులకు మా సూటి ప్రశ్న. మా గోర్ లంబాడి/బంజారా జాతి, ఇక్కడి ఎస్సీ,ఎస్ టీ సమాజం కోల్పోయిన 54 ఏళ్ల సామాజిక, రాజకీయ, విద్యా నష్టానికి మీ పార్టీ బాధ్యత వహిస్తుందా? చరిత్రలో కాంగ్రెస్ పార్టీ మరియు ఆ పార్టీ అగ్రనేతలు తెలంగాణ లంబాడీలకు 26 ఏళ్ల ద్రోహం చేసిన కాంగ్రెస్పార్టీ కి యాత్ర చేసే నేతిక హక్కు లేదుకాంగ్రెస్ పార్టీ మోసాలపై యాత్ర ను అడ్డుకోవాలని భూక్యా తిరుపతి నాయక్ బంజారా జేపీసీ కన్వీనర్ విజ్ఞప్తి చేశారు. ?తెలంగాణ గడ్డపై యాత్రలు చేస్తూ వస్తున్న కాంగ్రెస్ నాయకులకు మా సూటి ప్రశ్న.. మా గోర్ లంబాడి/బంజారా జాతి, ఇక్కడి ాజ, ాు సమాజం కోల్పోయిన 54 ఏళ్ల సామాజిక, రాజకీయ, విద్యా నష్టానికి మీ పార్టీ బాధ్యత వహిస్తుందా? చరిత్రలో కాంగ్రెస్ పార్టీ మరియు ఆ పార్టీ అగ్రనేతలు ాజ, ాు సమాజానికి చేసిన అన్యాయాలపై ఈ క్రింది చారిత్రక సత్యాలకు జవాబు చెప్పాలి:

**1950 జనవరి 26 నుండి 1976 వరకు:**

**తెలంగాణ లంబాడీలకు హక్కుల నిరాకరణ!**

1950 జనవరి 26న రాజ్యాంగం ద్వారా దేశవ్యాప్తంగా ాజ, ాులకు రిజర్వేషన్లు వచ్చాయి. ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లోని లంబాడీలను 1950 నుండే ాులుగా గుర్తించారు. కానీ, తెలంగాణ (నాటి హైదరాబాద్ రాష్ట్రం) లో పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడి లంబాడీలను ాు జాబితాలో చేర్చకుండా దశాబ్దాల పాటు తొక్కిపెట్టింది. చివరకు 1976 చట్టం (ాెష్ట్రవసబశ్రీవస ఋుర్‌వం ఖఅస ాెష్ట్రవసబశ్రీవస ్‌తీఱఎవం ాతీ‌వతీం ూఎవఅ‌వవత్ ూష్‌, 1976) ద్వారా ఏరియా ఆంక్షలను తొలగించే వరకు (1977 నోటిఫికేషన్) తెలంగాణ లంబాడీలకు ాు గుర్తింపే దక్కలేదు!

**54 ఏళ్ల భారీ నష్టం -- సమాధానం చెప్పాలి!**

1932లో అంబేద్కర్ గారు హక్కులు సాధిస్తే.. 1976-77 వరకు తెలంగాణ లంబాడీలకు పూర్తి న్యాయం జరగలేదు. ఈ 54 ఏళ్ల కాలంలో మా జాతి కోల్పోయిన ఐఏఎస్, ఐపీఎస్ ఉద్యోగాలు, డాక్టర్, ఇంజనీర్ సీట్లు, రాజకీయ పదవులు, వేలాది ప్రభుత్వ ఉద్యోగాల నష్టానికి నాటి కాంగ్రెస్ ప్రభుత్వాలే పూర్తి బాధ్యత వహించాలి!
కాంగ్రెస్ యాత్రల నాయకులారా... లంబాడి తండాల్లో



అడుగుపెట్టే ముందు, మా 54 ఏళ్ల అన్యాయానికి బంజారా సమాజానికి క్షమాపణ చెప్పండి. అంబేద్కర్ ఆశయాలను, ాజ, ాుల హక్కులను కాలరాసిన చరిత్ర మీది.

**ఇకపై మోసపోవడానికి వీల్లేదు! మన హక్కుల రక్షణ కోసం మరో పోరాటాన్ని మ్రోగిద్దాం!**

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారం కోసం మోసపూరిత హామీలు ఇచ్చి ప్రభుత్వం లోకి వచ్చి మోసం చేసింది బంజారా ప్రజల రా ఈ యాత్ర ను అడుగడుగునా అడ్డుకోండి
భూక్యా తిరుపతి నాయక్ విజ్ఞప్తి సమాజానికి చేసిన అన్యా యాలపై ఈ క్రింది చారిత్రక సత్యాలకు జవాబు చెప్పాలి:

**1950 జనవరి 26 నుండి 1976 వరకు:**

**తెలంగాణ లంబాడీలకు హక్కుల నిరాకరణ!**

1950 జనవరి 26న రాజ్యాంగం ద్వారా దేశ వ్యాప్తంగా తెలంగాణ లంబాడీలకు 26 ఏళ్ల ద్రోహం చేసిన కాంగ్రెస్పార్టీ కి యాత్ర చేసే నేతిక హక్కు లేదుకాంగ్రెస్ పార్టీ మోసాలపై యాత్ర ను అడ్డుకోండి

**-భూక్యా తిరుపతి నాయక్ బంజారా jac కన్వీనర్ విజ్ఞప్తి**

తెలంగాణ గడ్డపై యాత్రలు చేస్తూ వస్తున్న కాంగ్రెస్ నాయకులకు మా సూటి ప్రశ్న.. మా గోర్ లంబాడి/బంజారా జాతి, ఇక్కడి ాజ, ాు సమాజం కోల్పోయిన 54 ఏళ్ల సామాజిక, రాజకీయ, విద్యా నష్టానికి మీ పార్టీ బాధ్యత వహిస్తుందా? చరిత్రలో కాంగ్రెస్ పార్టీ మరియు ఆ పార్టీ అగ్రనేతలు ాజ, ాు సమాజానికి చేసిన అన్యాయాలపై ఈ క్రింది చారిత్రక సత్యాలకు జవాబు చెప్పాలి:

**1950 జనవరి 26 నుండి 1976 వరకు:**

**తెలంగాణ లంబాడీలకు హక్కుల నిరాకరణ!**

1950 జనవరి 26న రాజ్యాంగం ద్వారా దేశవ్యాప్తంగా ాజ, ాులకు రిజర్వేషన్లు వచ్చాయి. ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లోని లంబాడీలను 1950 నుండే ాులుగా గుర్తించారు. కానీ, తెలంగాణ (నాటి హైదరాబాద్ రాష్ట్రం) లో పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడి లంబాడీలను ాు జాబితాలో చేర్చకుండా దశాబ్దాల పాటు తొక్కిపెట్టింది. చివరకు 1976 చట్టం (Scheduled Castes and Scheduled Tribes Orders Amendment Act, 1976) ద్వారా ఏరియా ఆంక్షలను తొలగించే వరకు (1977 నోటిఫికేషన్) తెలంగాణ లంబాడీలకు ాు గుర్తింపే దక్కలేదు!

**54 ఏళ్ల భారీ నష్టం -- సమాధానం చెప్పాలి!**

1932లో అంబేద్కర్ గారు హక్కులు సాధిస్తే.. 1976-77 వరకు తెలంగాణ లంబాడీలకు పూర్తి న్యాయం జరగలేదు. ఈ 54 ఏళ్ల కాలంలో మా జాతి కోల్పోయిన ఐఏఎస్, ఐపీఎస్ ఉద్యోగాలు, డాక్టర్, ఇంజనీర్ సీట్లు, రాజకీయ పదవులు, వేలాది ప్రభుత్వ ఉద్యోగాల నష్టానికి నాటి కాంగ్రెస్ ప్రభుత్వాలే పూర్తి బాధ్యత వహించాలి!
కాంగ్రెస్ యాత్రల నాయకులారా... లంబాడి తండాల్లో అడుగుపెట్టే ముందు, మా 54 ఏళ్ల అన్యాయానికి బంజారా సమాజానికి క్షమాపణ చెప్పండి. అంబేద్కర్ ఆశయాలను, ాజ, ాుల హక్కులను కాలరాసిన చరిత్ర మీది.

**ఇకపై మోసపోవడానికి వీల్లేదు! మన హక్కుల రక్షణ కోసం మరో పోరాటాన్ని మ్రోగిద్దాం!**

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారం కోసం మోసపూరిత హామీలు ఇచ్చి ప్రభుత్వం లోకి వచ్చి మోసం చేసింది బంజారా ప్రజలరా ఈ యాత్రను అడుగడుగునా అడ్డుకోండి ఎస్సీ ఎస్ టీ లకు రిజర్వేషన్లు వచ్చాయి.ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లోని లంబాడీలను 1950 నుండే ాులుగా గుర్తించారు.కానీ, తెలంగాణ (నాటి హైదరాబా ద్ రాష్ట్రం) లో పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడి లంబాడీలను తెలంగాణ లంబాడీలకు 26 ఏళ్ల ద్రోహం చేసిన కాంగ్రెస్పార్టీ కి యాత్ర చేసే నేతిక హక్కు లేదుకాంగ్రెస్ పార్టీ మోసాలపై యాత్ర ను అడ్డుకోండి

# సన్న వడ్లు సాగు చేయండి ...

- రైతుల సంక్షేమమే సర్కార్ ధ్యేయం
- ధర్మారంలో విత్తన మేళా కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి లక్ష్మణ్ కుమార్

**ధర్మారం: జూన్ 23 (తెలంగాణ వాణి)**
రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆవరణలో విత్తన మేళా కార్యక్రమాన్ని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత యాసంగి సీజన్ లో పెద్ద ఎత్తున వారి ధాన్యం, మొక్కజొన్న దిగుబడి వచ్చిందన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి రికార్డు స్థాయిలో ధాన్యం, మక్కలు కొనుగోలు చేసినట్లు మంత్రి వివరించారు. కొనుగోలు చేసిన నాలుగు ఐదు రోజుల లోపు డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు మంత్రి తెలిపారు. ధాన్యం కొనుగోలులో కేంద్ర ప్రభుత్వం సహకరించుకున్న రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటలను కొనుగోలు చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. వానాకాలం సీజన్ లో ప్రభుత్వం సూచించిన ఏడు రకాల వరి విత్తనాలు మాత్రమే రైతులు సాగు చేయాలని మంత్రి అడ్లూరి కోరారు. ప్రభుత్వం నిర్ణయించిన వరి విత్తనాలు మాత్రమే సాగు చేసి ప్రభుత్వం అందించే బోనస్ పొందాలని మంత్రి కోరారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ కొత్తగా తీసుకువచ్చిన యాప్ ద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా అందించే విధంగా చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. ఖరీఫ్ సీజన్ లో పెద్దపల్లి జిల్లా కు 25 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా ప్రస్తుతం జిల్లాలో 21మెట్రిక్ టన్నుల యూరియా నిల్వ ఉందని కలెక్టర్ తెలిపారు. దొడ్డు రకాల



ధాన్యానికి డిమాండ్ లేదని కలెక్టర్ తెలిపారు. రైతులు సన్న వడ్లు సాగు చేయాలని సూచించారు. ఈసందర్భంగా ధర్మారం మండలంలోని వివిధ గ్రామాల్లో కరెంట్ షాక్ తో మరణించిన కుటుంబాలకు పరిహారం చెక్కులు మంత్రి లక్ష్మణ్ కుమార్ అందించారు. ఈ కార్యక్రమంలో ఏసీపి గచ్చి కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్ ఏఎంసీ చైర్మన్ రూప్ల నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి, తిరుపతిరెడ్డి, దాగేటి ఉదయ్, ఎలిగేటి మల్లేశం, వివిధ గ్రామాల సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

# భవిష్యత్తుకు సిద్ధమైన నిపుణులను తీర్చిదిద్దుతున్న గీతం ఆంగ్ల విభాగం

**పటాన్ చెరు, జూన్ 23, (తెలంగాణ వాణి రిపోర్టర్)**
గీతం యూనివర్శిటీ లో ఆంగ్లంలో బీఏ, ఎంఏ కోర్సులలో చేరడానికి ఈనెల 26లోగా దరఖాస్తు చేసుకోవాలి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులో గల ఆంగ్ల, ఇతర భాషల విభాగం, ఆంగ్లంలో అందించే యూజీ, పీజీ, పీహెచ్.డీ. కోర్సులలో చేరాలనే ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈనెల 26లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆ విభాగాధిపతి డాక్టర్ సయంతన్ మొండల్ మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో కోరారు. తమ విభాగం ద్వారా భవిష్యత్తుకు సిద్ధమైన నిపుణులను తీర్చిదిద్దు తున్నట్టు ఆయన వెల్లడించారు. స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీ.ఎస్.హెచ్.ఎస్)లో భాగంగా ఉన్న ఈ విభాగం, మేధోపరమైన పటిమ, సృజనాత్మకత, పరిశోధనా నైపుణ్యాన్ని మేళవించి ఒక ఉత్సాహభరితమైన విద్యా వాతావరణాన్ని అందిస్తోందన్నారు. ఆంగ్ల విభాగంలో ప్రఖ్యాత జాతీయ, అంతర్జాతీయ సంస్థల నుంచి విస్తృతమైన బోధన, పరిశోధనా అనుభవం కలిగిన విశిష్ట అధ్యాపకుల బృందం ఉన్నట్టు డాక్టర్ సయంతన్ తెలియజేశారు. వారి నైపుణ్య రంగాలలో ఆంగ్లంలో భారతీయ రచన, ముద్రణ సంస్కృతి, అనువాద అధ్యయనాలు, వలస సాహిత్యం,




డిజిటల్ హ్యూమానిటీస్, లింగ, లైంగికత అధ్యయనాలు, అట్టడుగు వర్గాలు, సాహిత్యం, సామాజిక భాషా శాస్త్రం, ఆంగ్ల భాషా విద్య, శైలిశాస్త్రం, ధ్వనిశాస్త్రం వంటివి ఉన్నాయన్నారు. అమెరికన్ సాహిత్యం, బ్రిటిష్ సాహిత్యం, ఆంగ్లంలో భారతీయ రచనలలో బలమైన పునాదిని విద్యార్థులు పొందుతారని డాక్టర్ మొండల్ తెలిపారు. అదే సమయంలో, డిజిటల్ హ్యూమానిటీస్, తులనాత్మక సాహిత్యం, సాంస్కృతిక అధ్యయనాలు, అనువర్తిత భాషాశాస్త్రం, ఆంగ్ల భాషా విద్య వంటి అభివృద్ధి చెందుతున్న విభాగాలను కూడా విద్యార్థులు అన్వేషిస్తారని ఆయన వివరించారు. విద్యానుభవాన్ని సుసంపన్నం చేయడానికి, ఈ విభాగం ప్రఖ్యాత పండితులు, నిపుణులతో కార్యశాలలు, సమావేశాలు, నిపుణుల ఉపన్యాసాలు, జ్ఞాన-భాగస్వామ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తోందన్నారు. ఆంగ్ల విభాగం నుంచి పట్టభద్రులైన వారు విద్య, పరిశోధనా రంగం, సృజనాత్మక రచన, అనువాదం, మీడియా, జర్నలిజం, కంటెంట్, సాంకేతిక రచన, ప్రచురణ, కాపీ ఎడిటింగ్, కార్పొరేట్ కమ్యూనికేషన్, విధాన పరిశోధన సంస్థలలో విభిన్న వృత్తి అవకాశాలను చేపట్టడానికి సన్నద్ధులై ఉంటారన్న ధీమాను ఆయన వ్యక్తపరిచారు.
డీన్ ప్రొఫెసర్ రథిన్ రాయ్, డైరెక్టర్ డాక్టర్ శామ్యూల్ ధరు, విభాగాధిపతిగా తన నాయత్వంలో ఆంగ్ల, ఇతర భాషల విభాగం పనిచేస్తోందని తెలిపారు. గీతం ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచిన అత్యుత్తమ విద్యార్థులకు మెరిట్ ఆధారిత స్కాలర్ షిప్పులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇతర వివరాల కోసం గీతం వెబ్ సైట్ షషష.స్త్రఱ్‌ఖఎ.వసబ ను సందర్శించాలని, లేదా 87120 18815 / 88849 84000 లను సంప్రదించాలని ఆయన సూచించారు.

# ఇక్రిసాట్ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

**పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి..**

**కాలనీ వాసులతో సమావేశం.. క్షేత్రస్థాయిలో పర్యటన..**



**పటాన్ చెరు జూన్ 23, (తెలంగాణ వాణి రిపోర్టర్)**
బీరంగూడ డివిజన్ పరిధిలోని ఇక్రిసాట్ ఫేజ్ 1 కాలనీ సమస్యల పరిష్కారానికి ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయించి నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తీసుకొని వస్తామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం వివిధ శాఖల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో సమావేశమై.. వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా అంతర్గత సిసి రోడ్లు, నూతన డ్రైనేజీ, మంచినీటి పైప్ లైన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే జీఎంఆర్.. కాలనీ పరిధిలో నూతనంగా అంతర్గత రహదారులు, డ్రైనేజీ పైప్లైన్, మంచినీటి పైపుల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వచ్చే నెల రోజుల్లోగా నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. కమ్యూనిటీ హాల్ అంశాన్ని సైతం పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, అమీన్పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, ఈఈ సురేష్, జలమండలి జిఎం శ్రీనివాస్ రెడ్డి, డిఇ వెంకట రమణ, డిజిఎం శివ కుమార్, మాజీ ప్రజా ప్రతినిధులు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# ముందస్తుగా బిఆర్ఎస్ మండల నాయకులను అరెస్ట్




**నాగిరెడ్డిపేట మండలం జూన్ 23:( తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డి పేట మండలంలోని బి.ఆర్.ఎస్ నాయకులను మంగళవారం రోజున ముందస్తుగా అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించారు . ఇట్టి అరెస్ట్ కు వివరాలు అనగా యూరియా యాప్ ద్వారా రైతులకు తీవ్ర ఇబ్బందులు అవుతున్నాయని, యూరియా యాప్ రద్దుచేసి రైతులకు అండగా నిలవాలని ప్రభుత్వంపై నిరసన తెలిపేందుకు ప్రయత్నించే సమయంలో పోలీసులు ముందస్తుగా సిద్ధమై అరెస్ట్ చేశామని ఎస్ఐ భార్గవ్ తెలిపారు . ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ .... ఈరోజు పోలీసులు దౌర్జన్యంగా అరెస్టు చేయడం అనేది కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గు చేటని రైతులకు సమస్యలు చెప్పుకునే స్వేచ్ఛ కూడా లేకుండా పోతుందని విమర్శించారు . కాంగ్రెస్ పాలనలో పోలీసుల దౌర్జన్యాలు అధికమవుతున్నాయని విమర్శించారు . మండల కేంద్రంలో యూరియాను బుక్ చేసుకోవడానికి రైతుల తాపత్రయాన్ని చూస్తుంటే చాలా బాధగా ఉందని నాయకుడు వాపోయారు . అరెస్ట్ లో భాగంగా సీనియర్ నాయకులు వెంకటరెడ్డి , మండల అధ్యక్షులు గుర్రాల సిద్దయ్య, గోపాల్పేట సర్పంచ్ రాఘవపల్లి వంశీ కృష్ణగౌడ్ , వాడి సర్పంచ్ మహేందర్ , తదితరులు అరెస్ట్ అయ్యారు .


# ముందస్తుగా బిఆర్ఎస్ మండల నాయకులను అరెస్ట్





**నాగిరెడ్డిపేట మండలం జూన్ 23:( తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డి పేట మండలంలోని బి.ఆర్.ఎస్ నాయకులను మంగళవారం రోజున ముందస్తుగా అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించారు . ఇట్టి అరెస్ట్ కు వివరాలు అనగా యూరియా యాప్ ద్వారా రైతులకు తీవ్ర ఇబ్బందులు అవుతున్నాయని, యూరియా యాప్ రద్దుచేసి రైతులకు అండగా నిలవాలని ప్రభుత్వంపై నిరసన తెలిపేందుకు ప్రయత్నించే సమయంలో పోలీసులు ముందస్తుగా సిద్ధమై అరెస్ట్ చేశామని ఎస్ఐ భార్గవ్ తెలిపారు . ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ .... ఈరోజు పోలీసులు దౌర్జన్యంగా అరెస్టు చేయడం అనేది కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుచేటని రైతులకు సమస్యలు చెప్పుకునే స్వేచ్ఛ కూడా లేకుండా పోతుందని విమర్శించారు . కాంగ్రెస్ పాలనలో పోలీసుల దౌర్జన్యాలు అధికమవుతున్నాయని విమర్శించారు . మండల కేంద్రంలో యూరియాను బుక్ చేసుకోవడానికి రైతుల తాపత్రయాన్ని చూస్తుంటే చాలా బాధగా ఉందని నాయకుడు వాపోయారు . అరెస్ట్ లో భాగంగా సీనియర్ నాయకులు వెంకటరెడ్డి , మండల అధ్యక్షులు గుర్రాల సిద్దయ్య, గోపాల్పేట సర్పంచ్ రాఘవపల్లి వంశీ కృష్ణగౌడ్ , వాడి సర్పంచ్ మహేందర్ , తదితరులు అరెస్ట్ అయ్యారు .

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ముగింపు దిశలో ఉన్నాయన్న మెదక్ జిల్లా కలెక్టర్

**మెదక్ జిల్లా జూన్ 23: (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ముగింపు దశలో ఉన్నాయని జిల్లా కలెక్టర్ అన్నారు.
జిల్లాలు ఇప్పటివరకు 95, 313 మంది రైతుల నుండి 4,21,083,240 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి,90,221 మంది రైతులకు వారి బ్యాంకు ఖాతాలో 928.85 కోట్ల రూపాయలు చెల్లింపు చేశామన్నారు.
ఇప్పటివరకు 531 ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పూర్తిగా ధాన్యం కొనుగోలు చేశామని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.



# వాంకిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ కె. హరిత

**ఆసిఫాబాద్/ వాంకిడి జూన్ 23 (తెలంగాణ వాణి)**
ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అధికారులను ఆదేశించారు. మంగళవారం వాంకిడి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రి వార్డులు, మందుల నిల్వలు, రికార్డులు, హాజరు పట్టిక, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది విధుల్లో సమయపాలన పాటించాలని సూచించారు. వర్షాకాలం కావడంతో ఆసుపత్రిలో పరిశుభ్రత పకడ్బందీగా నిర్వహించాలని, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఆసుపత్రికి సంబంధించిన ప్రతి అంశాన్ని రికార్డుల రూపంలో నమోదు చేయాలని



ఆదేశించారు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి అధికారులు, సిబ్బంది హాజరు పట్టిక పరిశీలించారు. విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. మండల అభివృద్ధిలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన ఇంకుడు గుంతల ఏర్పాటు, జాబ్ కార్డులు, కూలీల చెల్లింపులను సమర్థవంతంగా చేపట్టాలని ఆదేశించారు. ఆ తర్వాత తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై బూత్ స్థాయి అధికారులతో సమీక్షించారు. ఈనెల 25వ తేదీ నుంచి జూలై 24వ తేదీ వరకు చేపట్టనున్న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను నిబంధనల ప్రకారం సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. ఎన్యుమరేషన్ ఫారాల అందజేత, తిరిగి సేకరణ, వివరాల నమోదు అంశాల్లో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. పొరపాట్లకు తావు లేకుండా స్పష్టమైన జాబితా రూపొందించే దిశగా ఎన్నికల సంఘం నిబంధనలు పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ కృష్ణవేణి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విత్తనాల పంపిణీ, డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీలో ఝాన్సీ రాణి




**కమలాపూర్ , జూన్ 23, (తెలంగాణ వాణి ప్రతినిధి ) :**
మంగళవారం కమలాపూర్ మండలం గూడూరు రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన “రైతు ముంగిట్లో నాణ్యమైన విత్తనాలు” కార్యక్రమానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి రవీందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులకు నాణ్యమైన విత్తనాల సరఫరా కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు.రైతులు అధిక దిగుబడులు సాధించాలంటే ధృవీకరించిన నాణ్యమైన విత్తనాలను వినియోగించాలని ఆమె సూచించారు. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పథకాలు, సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ పేరాల సంపత్రావు, గూడూరు సర్పంచ్ బండి వనజ కళాధర్, వ్యవసాయ అధికారి వేణు, జేఏసీ మౌటం సంపత్, వ్యవసాయ విస్తరణాధికారి, రైతులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం తెలంగాణ ఈగల్ ఫోర్స్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కమలాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ దిలీప్ నిర్వహించిన డ్రగ్స్ వ్యతిరేక అవగాహన ర్యాలీలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి రవీందర్ పాల్గొన్నారు. గూడూరు ఎంజేపీ విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొని మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. డ్రగ్స్కు యువత దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయ సముదాయంలో పెట్రోల్ బంక్ ప్రతిపాదనను విరమించు కోవాలి

**జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

**జగిత్యాల: జూన్ 23 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జగిత్యాల తహసీల్దార్ కార్యాలయ సముదాయంలో పెట్రోల్ బంక్ ప్రతిపాదనను విరమించుకోవాలి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ కు లేఖ రాశారు. జగిత్యాల పట్టణంలోని పాత తహసీల్దార్ కార్యాలయ సముదాయంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయనున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుండటంపై ఆయన స్పందించారు. ఇప్పటికే తహసీల్ చౌరస్తా ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని, ఈ నేపథ్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేస్తే పరిస్థితి మరింత దిగజారే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ సముదాయంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం, జగిత్యాల అర్బన్, రూరల్ తహసీల్దార్ కార్యాలయాలు పనిచేస్తున్నాయని తెలిపారు. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన జనాభా ప్రాతిపదికన మరో పట్టణ



తహసీల్దార్ కార్యాలయం కూడా మంజూరయ్యే అవకాశం ఉన్నందున ప్రజల రాకపోకలు మరింత పెరిగే అవకాశముందని అభిప్రాయపడ్డారు. ఇలాంటి పరిస్థితుల్లో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడం వల్ల వాహనాల రద్దీ పెరిగి ట్రాఫిక్ సమస్యలు, భద్రతా సమస్యలు తలెత్తే అవకాశముందని పేర్కొన్నారు. మరోవైపు పాత బస్టాండ్ సమీపంలోని పోలీస్ క్వార్టర్స్ స్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసే ప్రతిపాదన కూడా ఉన్నట్లు తెలిసిందని, అక్కడ రహదారి వెడల్పుగా ఉండటంతో వినియోగదారులకు సౌకర్యవంతంగా ఉండటమే కాకుండా ట్రాఫిక్ ఇబ్బందులు తక్కువగా ఉంటాయన్నారు.అందువల్ల తహసీల్దార్ కార్యాలయ సముదాయంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు విషయమై ఏవైనా ప్రతిపాదనలు ఉంటే ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వాటిని నిలిపివేయాలని కలెక్టర్ ను కోరారు.

# ఓటరు జాబితా పకడ్బం దీగా రూపొందించేందుకు సహకరించాలి :కలెక్టర్ చిత్రా మిశ్రా

- **అన్ని రాజకీయ పార్టీల సహకారం అవసరం.**
- **సర్ కార్యక్రమంలో కరీంనగర్ ఆదర్శంగా నిలవాలి**

**కరీంనగర్ జూన్ 23 (తెలంగాణ వాణి ప్రతినిది)**
ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాన్ని విజయవంతం గా నిర్వహించి,పకడ్బందీగా, పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందించేందుకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు,అధికా రులు,ప్రజలు పూర్తి సహకా రం అందించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా కోరారు. సర్ కార్యక్రమం అమలులో కరీంనగర్ జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని ఆమె అన్నారు.మంగళవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వ హించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్వోలు ఇంటింటి సందర్శన చేపట్టి ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ ప్రక్రియలో బీఎల్ఏలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించి అర్హులైన ప్రతి ఓటరు జాబితా లో నమోదు అయ్యేలా కృషి చేయాలని సూచించారు.జూలై 24న పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ,జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ,జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరా ల స్వీకరణ,సెప్టెంబర్ 28 వరకు అభ్యంతరాల పరిష్కా రం చేపట్టి అక్టోబర్ 1,2026 న తుది ఓటరు జాబితా ప్రచు రించనున్నట్లు వెల్లడించారు.బీఎల్వోలు ఇంటింటి సర్వే సందర్భంగా ప్రతి ఓటరుకు ఎన్యుమరేషన్ ఫారాలు అందజేస్తారని,ఫారం అందని వారు లేదా పొరపాటున జాబితాలో చేరని అర్హులైన ఓటర్లను గుర్తించి నమోదు చేయించేందుకు






రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు.బీఎల్వోలు,బీఎల్ఏ సూపర్వైజర్లు,ప్రత్యేక అధికా రులు నెల రోజులపాటు క్షేత్రస్థాయిలో పనిచేస్తారని తెలిపారు.బిఎల్ వో లు బి ఎల్ ఏ లకు పూర్తిస్థాయిలో సర్ కార్యక్రమం పై అవగాహ న పెంపొందిస్తామని పేర్కొన్నారు.ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారమే సర్ కార్యక్రమం నిర్వహిస్తున్నా మని,ఎలాంటి అపోహలకు తావులేదని స్పష్టం చేశారు. అర్హత కలిగిన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మినహాయించ బడకుండా, అనర్హులు జాబితాలో చేర కుండా చర్యలు తీసుకోవ డమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజాప్రతినిధులు,ఎన్ఎస్ ఎస్,ఎన్సీసీ వాలంటీర్ల సహకారాన్ని కూడా వినియో గించనున్నట్లు పేర్కొన్నారు. ఓటర్ల మార్పులు,చేర్పుల కోసం ఫారం-8,కొత్త ఓటర్ల నమోదు కోసం ఫారం-6 వినియోగించాలని సూచిం చారు.సర్ కార్యక్రమంపై గ్రామాలు,పట్టణాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. సర్ కార్యక్రమంపై మాస్టర్ ట్రైనర్ సంపత్ పూర్తిస్థాయి లో రాజకీయ పార్టీల నేతలకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ)శ్రీనివాస్ రెడ్డి,నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ డిఆర్ఓ స్వామి ఆర్డీవోలు షర్మిల,జలకుమారి కాంగ్రెస్ నేత సిరాజ్ హుస్సేన్ బీఆర్ఎస్ నేత సత్తినేని శ్రీనివాస్,బిజెపి నేత నాంపల్లి శ్రీనివాస్ ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్,సిపిఎం కార్యదర్శి మిల్కూరి వాసు దేవ రెడ్డి టిడిపి నేత ఎర్రవెల్లి రవీందర్ బీఎస్పీ నేత సిరిసిల్ల అంజయ్యతో పాటు పలువు రు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లుల భారం

- **బిల్లులు రాక మనస్థాపంతో మాజీ సర్పంచ్ ఆత్మహత్య**

**హుస్నాబాద్ రూరల్, జూన్ 23 (తెలంగాణ వాణి)**
హుస్నాబాద్ మండలం మహమ్మదాపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ పిట్టల సంపత్ వ్యవసాయ బావి వద్ద చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సుమారు రూ.11 లక్షలు పెట్టి గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేసిన పిట్ల సంపత్ అధికారుల చుట్టూ ఎంత తిరిగినా బిల్లులు విడుదల కాకపోవడం, అప్పులకు వడ్డీలు కూడ పెరగడంతో మనస్తాపానికి గురయ్యారు. బిల్లులు విడుదల చేయకపోవడంతో అప్పుల బాధ భరించలేక ప్రాణాలు తీసుకున్నారు. మృతుడు సంపత్ కొడుకు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ నుంచి రావాల్సిన బిల్లులు సాయంత్రం అకౌంట్కు



ట్రాన్స్ఫర్ అవుతయని అన్నారని కానీ బిల్లులు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారని అందుకే మనస్థాపంతో మా నాన్న చనిపోయాడని ఆవేదన వ్యక్తం చేశాడు.




# డిండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ముత్యాల శ్రీధర్ రెడ్డి

**డిండి జూన్ 23( తెలంగాణ వాణి ప్రతినిధి)**
డిండి మండలంలోని చెరుకుపల్లి గ్రామాన్ని గ్రామానికి చెందిన ముత్యాల శశిధర్ రెడ్డిని డిండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నిక కావడం జరిగింది. ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే నేనావత్ బాలనాయక్ కు , బ్లాక్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ధన్యవాదములు తెలియజేశారు. ఈ ఎన్నికతో నాపై బాధ్యత మరింత పెరిగిందని మండల ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ ను కలిసి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి గ్రామ సర్పంచ్ మీసాల రామచంద్రయ్య, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రూరల్ సీఐ పులి వెంకట్కు ఘన సన్మానం




**జమ్మికుంట, జూన్ 23, (తెలంగాణ వాణి ప్రతినిధి ) :**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలానికి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రూరల్ సీఐ పులి వెంకట్ను తెలంగాణ రాజ్యాధికార పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి దాట్ల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూలమాల వేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. జమ్మికుంట మండలంలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖ ప్రజల భద్రత కోసం నిరంతరం కృషి చేస్తోందని, కొత్త బాధ్యతల్లో సీఐ పులి వెంకట్ మరింత సమర్థవంతంగా పనిచేయాలని కోరారు. అనంతరం సీఐ పులి వెంకట్ మాట్లాడుతూ, ప్రజల సహకారంతో మండలంలో శాంతిభద్రతలను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**అత్యవసర సహాయానికి 8500844365 నంబరుకు ఫోన్ చేయాలని కలెక్టర్ కె. హరిత విజ్ఞప్తి**




**ఆసిఫాబాద్, జూన్ 23 (తెలంగాణ వాణి)**
ఆసిఫాబాద్ భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా ప్రజల సౌకర్యార్థం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ భవనంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ కె. హరిత తెలిపారు. జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు, వరద ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు. వరద పరిస్థితుల్లో అత్యవసర సేవల కోసం ప్రజలు కంట్రోల్ రూమ్ నంబరు 8500844365లో సంప్రదించవచ్చని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## అనారోగ్యంతో మున్సిపల్ తాత్కాలిక కార్మికుడు మృతి

### 25 వేలు ఆర్థిక సహాయం అందించిన టిఎన్ఆర్ ట్రస్ట్




**కొత్తగూడెం, జూన్ 23 (తెలంగాణ వాణి)**

కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని గాజులరాజం బస్తికి చెందిన తాత్కాలిక మున్సిపల్ కార్మికుడు గూడూరి శేషకుమార్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఇతనికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. శేష కుమార్ కుటుంబ పరిస్థితి గురించి తెలుసుకున్న "టీఎన్ఆర్ ట్రస్ట్" చైర్మన్ తాండ్ర వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు ట్రస్ట్ సభ్యులు తాండ్ర నాగబాబు, నరాటి ప్రసాద్, తాండ్ర బుచ్చిబాబు, కోడుమూరి పుల్లారావు సోమవారం అతని కుటుంబాన్ని కలిసి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు రూ.25 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గాజులరాజ్యం బస్తి వాసులు కోండ్రు శేఖర్, శ్యామ్, అడప నవీన్, వరప్రసాద్, మహేష్, సతీష్, గోపీ, అజయ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకులకు చదువు రాదు.. చెప్తే అర్థం చేసుకోరు...



బీఆర్ఎస్ నాయకులకు చదువు రాదు.. చెప్తే అర్థం చేసుకోరు...కానీ ధర్నా చేసి రైతులను రెచ్చగొడుతున్నారని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ఆరోపించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్ రావుతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. సోషల్ మీడియా వేదికగా కేటీఆర్, ఆయన ఎమ్మెల్యేలు యూరియా పేరుతో రైతుల మీద పడ్డారని విమర్శించారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని అన్ని సొసైటీలకు యూరియా సరఫరా అయిందన్నారు. కొంతమంది పీఏసీఎస్ చైర్మన్లుగా కొనసాగుతూ బీఆర్ఎస్ కు సపోర్ట్ చేస్తున్నారని ఆరోపించారు. అలాగే వారు డీడీలు కట్టకుండా యూరియా రాకుండా చేసి రైతులను ఇబ్బందులు పెడుతూ ప్రభుత్వాన్ని బధనాం చేయాలని ప్రయత్నిస్తున్నారన్నారు. మీ డేటా అంతా మా దగ్గర ఉందని, ఒక్కొక్కరిని లోపల వేసే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. సోషల్ మీడియా ద్వారా రైతులను రెచ్చగొడుతూ సోషల్ ఎలిమెంట్ యాక్ట్ కింద ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎమ్మెల్యే కావాలని అనుకుంటే అది కల మాత్రమే అవుతుందన్నారు. యాప్ లో టెక్నాలజీ ద్వారా రైతులకు యూరియా అందించాలని ప్రభుత్వం ఆలోచించిందన్నారు. మధ్యలో బ్రోకర్లుగా ఉండి, కమిషన్లు తీసుకుంటూ ప్రైవేట్ ఫర్టిలైజర్ షాపులకు అమ్ముకుని, దానిమీద రూ.30 సంపాదించిన రోజులు ఉన్న విషయం మాకు తెలుసన్నారు. మీ లెక్కలు తీస్తే మీరు కటకటాల లోపలికి వెళ్తారని పేర్కొన్నారు. వాట్సాప్, సోషల్ మీడియాలో వస్తున్న వాటిని నమ్మి రైతులు బలికావద్దని కోరారు. యూరియా యాప్ లో సాంకేతిక సమస్యలున్న మాట వాస్తవమేనని, కొన్ని చోట్ల నెట్ వర్క్ సమస్య ఉండి ఇబ్బంది అవుతోందన్నారు. ఇవాళ ఇందిరమ్మ ఇండ్లు వేలాదిగా కట్టించి లబ్ధిదారులకు ఇస్తున్నామని, కేటీఆర్.. మీ పదేళ్ల పాలనలో ఎన్ని వేల ఇండ్లను నిర్మించి ఇచ్చారో చెప్పాలని సవాల్ విసిరారు. మీ ప్రభుత్వం వచ్చినట్టు.. మీరే సీఎం అయినట్టు ఫీలయితున్నావ్.. రెండేళ్లే అయింది కదా.. ఎందుకంత ఆగం అవుతున్నావ్.. అన్నారు. డీసీసీ కార్యాలయంలో కమిటీ ఏర్పాటు చేస్తామని, రైతుల సమస్యలు ఉంటే నేరుగా వచ్చి చెప్పవచ్చున్నారు. ముందస్తు అరెస్టులు చేయాలని ప్రభుత్వ విధానం కాదని, ఇంటలిజెన్స్ నివేదిక ప్రకారం పోలీసులే ఆ విషయాన్ని చూసుకుంటారన్నారు. ధర్నాలు చేసే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని, ప్రజలను ఇబ్బంది పెట్టేలా ఉంటేనే ఇబ్బందవుతుందన్నారు.

## సాగు పనులను అడ్డుకుంటే ఊరుకోం.. ఎమ్మెల్యే కోవలక్ష్మి

ఆసిఫాబాద్ : సర్వే పేరుతో రైతుల సాగు పనులను అడ్డుకుంటే ఊరుకోబోమని ఎమ్మెల్యే కోవలక్ష్మి ఫారెస్ట్ అధికారులను హెచ్చరించారు. పోడు భూముల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం జిల్లాలోని కెరమెరి, జైనూర్, సిర్పూర్ యు, లింగపూర్ గ్రామాలకు చెందిన పోడు రైతులు డీఎఫ్ వో కార్యాలయం ఎదుట బైఠాయించి భారీ ధర్నా చేపట్టారు. ధర్నాకు మద్దతుగా ఎమ్మెల్యే కూర్చున్నారు. మా భూములు మాకు కావాలి, మా భూములను లాక్కోవద్దని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు తరతరాలుగా పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్న గిరిజన. ఆదివాసీ రైతుల భూములను లాక్కుంటే. ఉపాధి కోల్పోయి రైతుల కుటుంబాలు రోడ్డున పడతాయని చెప్పారు. సర్వేకి ఇది సమయమా.. ఎండాకాలం ఏం చేశారని ప్రశ్నించారు. ఫారెస్ట్ అధికారుల పనితీరు పై అసహనం వ్యక్తం చేశారు. రైతులకు అన్యాయం జరగనివ్వను అని, సర్వే పేరుతో రైతులను ఇబ్బంది పెట్టవద్దని. విత్తనాలు వేసుకునే సీజన్‌లో ఆటంకాలు కలిగిస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పోడు రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని లక్షలాది ఎకరాలకు పట్టాలు ఇచ్చామని చెప్పారు. కానీ ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పోడు రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# యువతను ఉరకలెత్తిస్తున్న ఫుట్ బాల్ ప్రపంచ కప్ పోటీలు

ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఆదరణ కలిగిన క్రీడగా గుర్తింపు పొందిన ఫుట్ బాల్ ప్రపంచ కప్(ఫిఫా) పోటీలు యువతరానికి ప్రేరణగా నిలుస్తున్నాయి.ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఫిఫా ప్రపంచ కప్ ఫుట్ బాల్ పోటీలు జూన్ 14, 2026 రోజున అమెరికాలో ప్రారంభమై,జూలై 13 వరకు అంటే ఒక నెల రోజుల పాటు జరుగుతున్న విషయం తెలిసిందే.ఈ పోటీలు ప్రారంభానికి ముందు నుండి కూడా ప్రపంచ వ్యాప్తంగా ఫుట్ బాల్ పండగ వాతావ రణం ఏర్పండిందంటే అతిశయోక్తి కాదు...ఇది ప్రపంచంలోని ప్రతి ప్రధాన నగరాల్లో కనిపిస్తున్న సందర్భం.నేను కొన్ని పోటీ లను టీవీల్లో చూస్తున్నాను.

అమెరికా వేదికగా జరుగు తున్న ఈ పోటీలను పద కొండు ఆదిత్య నగరాల్లోని 12 స్టేడియాల్లో నిర్వహిస్తు న్నారు.ఈ పన్నెండు స్టేడి యాల్లో నిర్వహిస్తున్న పోటీలను నేను చూసాను. ప్రతి స్టేడియం కిక్కిరిసిన వీక్షకులతో,దద్దరిల్లిపోతున్న కేరింతలతో కనిపించడం జరిగింది.ఇది నిజంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రీడాకారుల కు,క్రీడాభిమానులకు,ముఖ్యంగా యువతీ యువకులకు ఒక పండగ వాతావరణం.

మనదేశ ప్రాతినిధ్యం ఈ పోటీల్లో లేకపోయినప్పటికీ మనదేశంలోని ప్రధాన నగరాల్లో ఇదే వాతావరణం కనిపిస్తుంది. రాత్రివేళల్లో మనదేశ యువత టీవీల్లో ఈ పోటీలను వీక్షిస్తూ, క్రీడస్ఫూ ర్తుని పొందుతుండటం గమనార్హం.

ముఖ్యంగా మనదేశంలోని పశ్చిమబెంగాల్,కేరళ, గోవా, హైదరాబాద్ లాంటి ప్రాంతా ల్లో ఈ వాతావరణం ఎక్కువగా ఉండటాన్ని నేను క్రీడా మీడియా ద్వారా తెలు సుకున్న సమాచారాన్ని బట్టి తెలిసింది.ఎందుకంటే ఈ ప్రాంతాల్లో ఇప్పటికీ అనేక ఫుట్ బాల్ క్లబ్ లు ఫుట్ బాల్ క్రీడను ప్రోత్సహిస్తూ,క్రీడా కారులకు ప్రేరణగా నిలుస్తు న్నాయి.

మన రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో ఈ ఫుట్ బాల్ పండగ వాతావ రణం కొట్టచ్చినట్టుగా కనిపి స్తుంది.సికింద్రాబాద్ ప్రాంతం లో మరీ ఎక్కువ...

సికింద్రాబాద్ ప్రాంతంలోని అమ్ముగూడ,లాలగూడ, సైనికపురి, బొల్లారం ప్రాంతాల్లో ఈ నెల రోజుల ఫుట్ బాల్ ప్రపంచ కప్(ఫిఫా) పోటీలను ఈ ప్రాంత యువత ఒక ఉత్సవం లాగా జరుపుకుం టూ క్రీడా స్ఫూర్తిని పొంద డాన్ని నేను స్వయంగా ఆ ప్రాంతాలను సందర్శించి గమనించాను.

**ఫుట్ బాల్ క్రీడలో ప్రవేశం**

ఉన్న నా మనవడు ఆవునూరి కౌశిక్ తో కలిసి వెళ్ళి పైన పేర్కొన్న ప్రదేశాల ను చూసాను.ఈ ప్రాంతాల్లో ఎక్కడ చూసినా భారీ స్థాయి లో ఫ్లెక్సీ లను ఏర్పాటు చేశారు.ప్రపంచ ప్రఖ్యాత ఫుట్ బాల్ క్రీడాకారులు మెస్సీ,రోనాల్డో,నేమార్‌లతో పాటు,బ్రెజిల్, పోర్చుగల్,అర్జెంటీనా క్రీడాకారుల,బ్రెజిల్ జట్టు కోచ్ కార్లో అన్సలోటి లాంటి వారి ఫోటోలను భారీస్థాయి లో ఫ్లెక్సీల్లో ప్రదర్శించారు. అలాగే ఫిఫా కప్ లోగోను రంగు రంగుల బ్యానర్లలో ఏర్పాటు చేసారు.అంతే కాదు సైనిక్ పురి లో ఈ పోటీలను పురస్కరించుకుని యువ కులు,విద్యార్థులు,క్రీడాకారులు బ్యానర్ల ను పట్టుకుని పెద్ద ఊరేగింపునే జరపడం విశేషం...






ఆ బ్యానర్లలో కనిపించిన ఒక బ్యానర్ పై రాసిన నినాదం నన్ను ఆకర్షించింది. అదేమంటే...

**"త్వరలో మనం కలుద్దాం"**

అని...అంటే...మా దేశ ప్రాతినిధ్యం ఇప్పుడు లేక పోవచ్చుగాని, మేం కూడా ప్రపంచ కప్ పోటీలకు సన్నద్ధం అవుతున్నామన్న సంకేతం ఆ నినాదంలో నాకు కనిపించింది.ఇది భారత ఫుట్ బాల్ క్రీడకు ఆశాజనకమైన సందేశాత్మక నినాదం..

ఇందుకు సంబంధిన ఫోటో లు,వీడియోను సైనిక్ పురి లోని భారతీయ విద్యాభవన్ లో బయోటెక్నాలజీలో డిగ్రీని పూర్తి చేసిన ఆవునూరి కౌశిక్ తీశాడు.వాటిని పోస్ట్ చేస్తున్నాను...హైదరాబాద్ లోని సికింద్రాబాద్ ప్రాంతం లోనే ఫుట్ బాల్ క్రీడపట్ల ఇంత ఆసక్తి ఎందుకు ఉందని తెలుసుకోవడానికి ప్రయత్నిం చాను.ఆసక్తి కరమైన విష యాలు తెలిసాయి...

ఒకప్పుడు సికింద్రాబాద్ ప్రాంతంలోని బొల్లారం,అమ్ము గూడా,లాలగూడా ప్రాంతాలు "ఫుట్ బాల్" గ్రామాలుగా పేరుపొందాయి.అప్పటి యువకులు ఈ ప్రాంతాల్లోని పాఠశాల మైదానాలు,సైనిక మైదానాలు,రైల్వే వర్క్ షాప్ క్రీడా మైదానాల్లో ఫుట్ బాల్ ను ఆడుతూ జాతీయ స్థాయిలో,అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదిగి ఈ ప్రాంతానికి ఫుట్ బాల్ క్రీడా స్వర్ణయుగాన్ని తీసుకువ చ్చారు.అప్పట్లో హైదరాబాద్ ఫుట్ బాల్ జట్టుకు కెప్టెన్ గా, కోచ్ గా వ్యవహరించిన అంతర్జాతీయ ఫుట్ బాల్ క్రీడాకారుడు సయ్యద్ అబ్దుల్ రహీం చేసిన కృషి ఫలితంగా ఎందరో ఫుట్ బాల్ క్రీడాకారు లు అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని భారత జాతీయ పతాకాన్ని రెపరెపలాడిం చారు.ఆ విధంగా సికింద్రా బాద్ ప్రాంతంలోని బొల్లారం, అమ్ముగూడా,లాలగూడా ప్రాంతాల నుండి ఎదిగిన ప్రఖ్యాత ఫుట్ బాల్ క్రీడాకారుల్లో తులసీదాస్ బలరాం,సయ్యద్ నయా ముద్దీన్,షబ్బీర్ అలీ,విక్టర్ అమోల్ రాజ్,సయ్యద్ షహీద్ హకీమ్ లాంటి వారు భారత దేశానికి ఒలింపిక్, ఆసియా క్రీడల్లో మన జట్టుకు ప్రాతినిధ్యం వహించడమే కాదు,వీరిలో కొందరు మనదేశ జట్టుకు కెప్టెన్ గా కూడా వ్యవహరించారు.

ఇందులో ముఖ్యంగా అమ్ముగూడా కు చెందిన తులసీదాస్ బలరాం ప్రదర్శించిన ఫుట్ బాల్ క్రీడా నైపుణ్యం భారతదేశంలోని క్రీడాకారులకు,క్రీడాభిమానులకు ఇప్పటికీ ఒక ప్రేరణగా నిలుస్తుంది.ఒకప్పుడు దేశంలో ప్రఖ్యాత ఫుట్ బాల్ క్రీడాకారులుగా ప్రసిద్ధిచెందిన తులసీ బలరాం,పి.కె.బెనర్జీ, చుని గోస్వామి లను ఫుట్ బాల్ త్రయంగా(హోలీ ట్రినిటీ)గా అభివర్ణించేవారు. ఆరేడు దశాబ్దాలు గడిచి పోయినప్పటికీ ఈ క్రీడాకా రులు అందించిన స్ఫూర్తి ఇప్పటికి ఈ ప్రాంతంలో కొనసాగుతుంది.అది ప్రస్తుత ప్రపంచ కప్ పోటీల సంద ర్భంగా స్పష్టమైంది.

తెలంగాణ ప్రాంతంలోని మిగతా చోట్ల కూడా ఫుడ్ బాల్ క్రీడాకారులకు కొదవ లేదు...కానీ,ప్రభుత్వ పరంగా ప్రోత్సాహం లేక క్రీడాకురులు నిరుత్సాహం ఆవరించి ముందుకు వెళ్లలేకపోతు న్నారు.స్వయంగా ఫుట్ బాల్ క్రీడాకారుడైన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఇటీవలనే ప్రపంచ ప్రఖ్యాత ఫుట్ బాల్ క్రీడాకారుడు మెస్సీ ని హైదరాబాద్ కు ఆహ్వానించి ఫుట్ బాల్ క్రీడాకారుల్లో స్ఫూర్తిని నింపారు...

మరి ఫుట్ బాల్ క్రీడాభివృద్ధి కోసం ప్రభుత్వ పరంగా ఎలాంటి చర్యలు చేబడతారో వేచి చూడాల్సిందే...

ఫిఫా ప్రపంచ కప్ పోటీల స్ఫూర్తితోనైనా తెలంగాణ రాజ్యంలో ఫుట్ బాల్ క్రీడకు పూర్వపు దశ రావాలని ఆశిద్దాం...

వ్యాసకర్త
ఆవునూరి సమ్మయ్య,
ఇండిపెండెంట్ జర్నలిస్ట్



# ' విజయాలను కేస్ స్టడీలుగా నమోదు చేయాలి '

ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో సాధించిన విజయాలను కేస్ స్టడీల రూపంలో నమోదు చేయాలని జిల్లా ప్రత్యేక అధికారి, ఐటీ శాఖ సంయుక్త కార్యదర్శి, గనుల శాఖ ప్రత్యేక కార్యదర్శి అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా ప్రత్యేక అధికారి అనుదీప్ దురిశెట్టి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత జిల్లా అధికారులతో 99 రోజుల ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక అమలుపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి, జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం 99 రోజుల కార్యక్రమం విజయగాథలను గుర్తించి నమోదు చేయడం పై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రతి శాఖ తమ విజయాలు, సాధించిన ఫలితాలు, ఉత్తమ పద్ధతులు, ప్రజలకు కలిగిన ప్రయోజనాలను సంక్షిప్తంగా పొందుపరుస్తూ నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు.ప్రతి శాఖ నివేదికలో స్పష్టమైన వివరాలు ఉండాలని, ఇతర జిల్లాల్లో అమలు చేయదగిన ఉత్తమ పద్ధతులను ప్రత్యేకంగా పేర్కోవాలని తెలిపారు.

ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వాటి ప్రస్తుత స్థితి, పరిష్కార వివరాలను కూడా నివేదికల్లో పొందుపరచాలని సూచించారు. పాలేరు నియోజక వర్గంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో అందిన దరఖాస్తులు, పరిష్కరించిన సమస్యలు, పెండింగ్ దరఖాస్తుల వివరాలతో ప్రత్యేక నివేదిక సిద్ధం చేయాలని సూచించారు.జిల్లాలోని గురుకుల రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో




ఒక్క సీటు కూడా ఖాళీగా ఉండకూడదని, నిరుపేదలు, అనాథలు,ఒంటరి తల్లిదండ్రుల పిల్లలకు ప్రాధాన్యతనిస్తూ ఖాళీ సీట్లను భర్తీ చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు టీజీఎంఐడీసీ, మన ఇసుక వాహనం ద్వారా ఉచిత ఇసుక సరఫరా చేస్తున్నామని, జిల్లాలో ఇసుక సమస్య తలెత్తకుండా చూడాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో నాణ్యమైన ఇసుక బజార్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణాలకు అవసరమైన ఇసుక కేటాయింపులు కూడా టీజీఎం ఐడీసీ ద్వారా జరుగుతున్నాయని చెప్పారు.

99 రోజుల ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికపై రూపొందించే బుక్‌లెట్‌లో ప్రతి శాఖ విజయ గాథలు, ఉత్తమ కేస్ స్టడీలు, థీమ్ వారీగా ఎంపిక చేసిన ఉత్తమ ఫొటోలను పొందుపరచాలని సూచించారు. బుక్‌లెట్ పరిమాణం కంటే నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ఐదు రోజుల్లో బుక్‌లెట్ పూర్తి చేయాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఖమ్మం జిల్లాలో 99 రోజుల ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికను విజయవంతంగా అమలు చేశామని తెలిపారు. మార్చి 6 నుండి మార్చి 15 వరకు నిర్వహించిన పరిశు భ్రత, ఫైల్ క్లియరెన్స్ కార్యక్రమంలో 11,326 ఫైళ్లను పరిష్కరించామని తెలిపారు.జిల్లాలోని 571 గ్రామాలు, 177 పట్టణ వార్డుల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.మాతృ మరణాల రేటును సున్నాకు తీసుకురావాలనే లక్ష్యంతో తల్లి ఆరోగ్య సంరక్షణ పై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు.బాలల భద్రత వారోత్సవాలు నిర్వహించి అన్ని విద్యాసంస్థల్లో మాదకద్రవ్యాల పై అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. వ్యవసాయ వారోత్సవాలు నిర్వహించి రైతు భరోసా, నానో యూరియా వినియోగం, రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు, పంట అవశేషాల దహనం నివారణ, వ్యవసాయ యాంత్రీకరణ, ఆయిల్ పామ్ సాగు, ప్రత్యామ్నాయ పంటల సాగు, నేల ఆరోగ్య నిర్వహణ పై విస్తృత అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా కృషి చేయాలి

ఉట్నూర్ : ఆశ్రమ పాఠశాలల్లో గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా సిబ్బంది కృషి చేయాలని ఐటీడీఏ పీవో మంద మకరంద్ సూచించారు. మంగళవారం ఐటీడీఏ పీవో మంద మకరంద్ ఉట్నూర్ లోని ఆశ్రమ పాఠశాల (బాలికలు)ను సందర్శించి పాఠశాల నిర్వహణ, విద్యా ప్రమాణాలు, వసతి సౌక ర్యాలు, విద్యార్థుల సంక్షేమ కార్యక్రమాలను పరిశీలిం చారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా పరిశీలించి, ఆ రోజు అమలవుతున్న మెనూ వివరాలను తెలుసుకున్నారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి భోజనం నాణ్యత, రుచి, పరిమాణం, ఇతర సౌకర్యాల పై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణ, తరగతి గదులు, వసతి గృహాలు, వంటశాల, ఇతర సౌకర్యాలను పరిశీలించారు. అనం తరం ఉపాధ్యాయులు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించిన పీవో విద్యార్థుల విద్యా నాణ్యతను మరింత మెరుగుపరచడానికి చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు అనుసరిస్తున్న విధానాలు, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కారాల పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థి విద్యా ప్రగతిని నిరంతరం



పర్యవేక్షిస్తూ మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేయాలని పీవో సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున పాఠ శాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. వసతి గృహాలు, తరగతి గదులు, ఇతర భవనాల్లో మరమ్మతులు అవసరమైతే వెంటనే చేపట్టి విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాల ఆవరణలో ఆకు కూరల నర్సరీని ఏర్పాటు చేసి పోషకాహార అవసరాలకు ఉపయోగపడేలా చూడాలన్నారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని, నిల్వ నీటి కారణంగా దోమలు వ్యాప్తి చెంది విద్యార్థులకు డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు సోకే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పాఠశాల ప్రాంగణంలో నీరు నిల్వ కాకుండా ఆదేశించారు.

# ప్రేక్షకుల దృక్కోణం మారింది

## అందుకే జాగ్రత్తలు తీసుకుంటున్నా: సాయిదుర్గా తేజ్

సాయి దుర్గా తేజ్ ప్రధానపాత్రలో తెరకెక్కుతోన్న చిత్రం 'సంబరాల ఏటిగట్టు'. రోహిత్.కె.పి దర్శకత్వంలో రానుంది. ఈ సినిమా విడుదల ఆలస్యం కావడంపై గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో రకరకాల చర్చలు నడుస్తున్నాయి. తాజాగా ఈ ఆలస్యంపై సాయి దుర్గా తేజ్ స్పందించారు. సినిమాల ఎంపికలో తాను ఎందుకు ఇంత సమయం అవసరమవుతోందో వివరించారు. ప్రస్తుతం ప్రేక్షకులు ఓటీటీల్లో ఎన్నో సినిమాలు, వెబ్‌సిరీస్‌లు వీక్షిస్తున్నట్లు తెలిపారు. అన్ని జానర్‌లలోని కంటెంట్ గురించి ఎన్నో విషయాలు నేర్చుకుంటున్నట్లు చెప్పారు. ప్రేక్షకుల ఆలోచనల్లో మార్పు వచ్చిందని అందుకే తన సినిమాల విషయంలో మరింత జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వాళ్లను మెప్పించాలంటే కథల ఎంపికలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించక తప్పదన్నారు. అందుకే కాస్త సమయం పడుతోందని స్పష్టం చేశారు. ఈ సినిమా కోసం తన సర్వస్వం ధారపోస్తూ... శాయశక్తులా శ్రమిస్తున్నట్లు గతంలో సాయి దుర్గా తేజ్ తెలిపారు. దర్శకుడు రోహిత్ విజన్ అందరికీ నచ్చేలా ఉంటుందన్నారు. మంచి బృందంతో కలిసి చేస్తున్న ఈ సినిమా తన కెరీర్‌లో ఒక అద్భుతంలా నిలిచిపోతుందని చెప్పారు.





# చిన్న పాత్రలతో ప్రారంభమై స్టార్‌గా ఎదిగిన సాయి ధన్సిక

సినీ పరిశ్రమలో అనేక మంది నటీనటులు చిన్న చిన్న పాత్రలతో కెరీర్ ప్రారంభించి, సంవత్సరాల కృషి తర్వాత ప్రధాన పాత్రల్లో స్థిరపడిన ఉదాహరణలు ఉన్నాయి. హీరోలు మాత్రమే కాకుండా హీరోయిన్లు కూడా ఇలాంటి కష్టతరమైన ప్రయాణం ద్వారా స్టార్ స్థాయికి చేరుకున్న సందర్భాలు ఎన్నో కనిపిస్తాయి. ప్రారంభంలో సైడ్ ఆర్టిస్టులు లేదా డాన్సర్లుగా పనిచేసిన వారు కూడా తర్వాత కాలంలో ప్రముఖ నటీనటులుగా ఎదిగారు. ఈ క్రమంలో త్రిష, కాజల్ అగర్వాల్ వంటి స్టార్ హీరోయిన్లు కూడా కెరీర్ ప్రారంభంలో చిన్న పాత్రల్లో నటించి, ఆ తర్వాత అగ్ర హీరోయిన్ స్థాయికి చేరుకున్నారు. ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫొటోలో కనిపిస్తున్న బ్యూటీ కూడా అలాంటి ప్రయాణమే చేసిన నటి అని సమాచారం. ఆమె మరెవరో కాదు తమిళ నటి సాయి ధన్సిక. 2006లో సినీ రంగ ప్రవేశం చేసిన ఈ ముద్దుగుమ్మ ప్రారంభంలో తమిళ సినిమాల్లో చిన్న చిన్న పాత్రలతోనే కెరీర్‌ను కొనసాగించింది. అయితే ఆరంభంలో పెద్దగా గుర్తింపు రాలేదు. అయినప్పటికీ 2016లో సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన 'కబాలి' చిత్రంలో ఆయన కుమార్తె పాత్రలో నటించి మంచి గుర్తింపు సంపాదించింది. ఆ సినిమా ఆమె కెరీర్‌కు పెద్ద మలుపుగా మారి ప్రేక్షకుల్లో ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టింది. దాదాపు పది సంవత్సరాల కష్టపడి చేసిన ప్రయాణం తర్వాత వచ్చిన ఈ విజయం సాయి ధన్సిక కెరీర్‌ను కొత్త దిశలోకి తీసుకెళ్లిందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఆమె పలు చిత్రాల్లో నటిస్తూ బిజీగా కొనసాగుతోంది.





# బాలకృష్ణ-కొరటాల కాంబో

## 25న షూటింగ్ ప్రారంభానికి ముహూర్తం

బాలకృష్ణ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో ఓ సినిమా రానున్న విషయం తెలిసిందే. 'ఎన్‌బికె 112'గా ప్రచారంలో ఉంది. ఈ సినిమా షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది. తాజాగా ఆ వివరాలను చిత్రబృందం పంచుకుంది. జూన్ 25న వెంకటపాలెంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈ సినిమా ప్రారంభోత్సవం జరగనుంది. ముఖ్య అతిథులుగా మంత్రులు నారా లోకేశ్, కందుల దుర్గేశ్ హాజరు కానున్నారు. మే నెలలో ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించారు. 'అధికారానికి ఉద్దేశం తోడైతే.. అది ఉద్యమంగా మారుతుంది' అనే పవర్‌ఫుల్ కొటేషన్‌తో టీమ్ దీనిపై అంచనాలు పెంచేసింది. కొరటాల శివ మార్కు సామాజిక సందేశంతో పక్కా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ఉండనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బాలయ్య.. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఓ సినిమాలో నటిస్తున్నారు. 'వీరసింహారెడ్డి' తర్వాత బాలకృష్ణ – గోపీచంద్ మలినేని దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. కాజల్ కథానాయికగా నటిస్తుండగా.. మంచు మనోజ్ ఓ కీలక పాత్రని పోషిస్తున్నారు. ఈ రెండు సినిమాలను బాలకృష్ణ ఒకేసారి పూర్తి చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి.

# సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన

## నాంపల్లి కోర్టుకు హాజరుకాని అల్లు అర్జున్.. విచారణ జూలై 6కు వాయిదా వేసిన కోర్టు



**హైదరాబాద్, జూన్ 22:** హైదరాబాద్‌లో సంచలనం సృష్టించిన సంధ్యా థియేటర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించిన కేసుపై నాంపల్లి కోర్టులో సోమవారం విచారణ జరిగింది. ఈ కేసులో నిందితులుగా పేర్కొన్న పలువురు కోర్టు ముందు హాజరుకాగా, సినీ నటుడు అల్లు అర్జున్ వ్యక్తిగత కారణాలతో హాజరు కాలేకపోయారని ఆయన తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. సంధ్య థియేటర్ కేసులో నాంపల్లి కోర్టుకు సినీనటుడు అల్లు అర్జున్ హాజరు కాలేదు. షూటింగ్ వల్ల వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని ఆయన కోరినట్లు సమాచారం. ఈ కేసుకు సంబంధించి ఇవాళ కోర్టుకు హాజరుకావాలని 19 మంది నిందితులకు ఇటీవల నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయితే, అల్లు అర్జున్ మినహా మిగతా నిందితులంతా న్యాయమూర్తి ఎదుట హాజరై బాండ్లపై సంతకాలు చేశారు. అనంతరం కేసు విచారణను న్యాయమూర్తి కేసు విచారణను జులై 6కి వాయిదా వేశారు. అనంతరం ఈ కేసు విచారణను జులై 6వ తేదీకి న్యాయమూర్తి వాయిదా వేశారు.

# పవన్‌తో దర్శకుడు మెహర్ రమేశ్ భేటీ

## కూతరు పెళ్లికి రావాలంటూ ఆహ్వానం

దర్శకుడు మెహర్ రమేశ్.. ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను కలిశారు. త్వరలో జరగనున్న తన కుమార్తె వివాహానికి హాజరుకావాలని ఆహ్వానించారు. ఈ ఫొటోలను ఎక్స్ వేదికగా పంచుకున్న దర్శకుడు.. ఎన్నేళ్లయినా పవన్‌తో తన బంధం శాశ్వతమని పేర్కొన్నారు. కొన్నేళ్ల క్రితం విజయవాడలో జరిగిన నా పెళ్లికి పవన్ వచ్చి నన్ను ఆశీర్వదించారు. ఈరోజు నేను విజయవాడ వచ్చి నా కుమార్తె పెళ్లికి పవన్‌ను ఆహ్వానించాను. ఇది నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాను. కాలం మారుతుంది.. తరాలు మారతాయి.. కానీ మా సోదర బంధం శాశ్వతం' అంటూ పంచుకున్న ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఏపీ రాష్ట్ర ఫిల్మ్, టీవీ, థియేటర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వైస్ చైర్మన్‌గా ఇటీవల ఏపీ ప్రభుత్వం మెహర్ రమేశ్‌ను నియమించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన మెహర్ రమేశ్ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.



Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com